VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM
Postal License No. VSP / 96/ 2021 - 23
visit: www.visakhasamacharam.com



# విశాఖ సమాచారమ్

Sugar Free
Fitearly
రెండుపూటలా సేవించండి.
శక్తివంతంగా జీవించండి.
వివరములకు
8247526179
డీలర్లు కావలెను.

RNI No.52722/90 సంపుటి : 34 సంచిక : 28 విశాఖపట్నం, 02 నవంబరు 2023 గురువారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00



## రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న ఏపీ సీఎం

**అమరావతి:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల్లో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమరావతిలో జరిగిన కార్యక్రమంలో తెలుగు ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. బుధవారం సీఎం క్యాంపు కార్యాలయంలో పోలీసుల గౌరవ వందనం స్వీకరించి.. అనంతరం జాతీయపతాకాన్ని ఆవిష్కరించారు. ఆపై తెలుగు తల్లి, అమరజీవి పొట్టి శ్రీరాములు చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులర్పించారు.

పొట్టిశ్రీరాములు ఆత్మత్యాగం కారణంగానే ప్రత్యేక తెలుగు రాష్ట్రం ఏర్పడిందని ఆయనకు తెలుగుప్రజలంతా రుణపడి ఉన్నామని ముఖ్యమంత్రి అన్నారు. దేశ అభివృద్ధిలో ఆంధ్రప్రదేశ్ పాత్ర అభినందనీయంగా ఉందని వైఎస్సార్ అచీవ్‌మెంట్, వైఎస్సార్ లైఫ్‌టైమ్ అచీవ్‌మెంట్ అవార్డు అందుకున్న వారందరికీ అభినందనలు అని జగన్ అన్నారు.

### కేసీఆర్ దంపతులచే హైదరాబాద్‌లో

## రాజశ్యామల యాగం



**హైదరాబాద్, (విశాఖ సమాచారమ్):** విశాఖ శ్రీ శారదాపీఠం పర్యవేక్షణలో తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ రాజశ్యామల యాగం చేపట్టారు. ఎర్రవల్లిలోని కేసీఆర్ వ్యవసాయ క్షేత్రంలో బుధవారం ఉదయం యాగం ప్రారంభమైంది. పీఠాధిపతులు స్వరూపానందేంద్ర, స్వాత్మానందేంద్ర స్వాముల ఆధ్వర్యంలో యాగానికి అంకురార్పణ జరిగింది. రాజశ్యామలా సహిత సుబ్రహ్మణ్యేశ్వర యాగంగా దీనికి నామకరణం చేసారు. కేసీఆర్ దంపతులు యాగ సంకల్పం చెప్పి పండితులకు దీక్షా వస్త్రాలను ప్రదానం చేసారు. తెలుగు రాష్ట్రాలతో పాటు తమిళనాడు, కర్నాటక రాష్ట్రాలకు చెందిన 170 మంది రుత్విక్కులు ఇందులో పాల్గొంటున్నారు. ఈసందర్భంగా స్వరూపానందేంద్ర స్వామి మాట్లాడుతూ రాజశ్యామల యాగం ప్రాముఖ్యతను వివరించారు. రుద్ర, చండీ, వనదుర్గ హెూమాలు అన్ని చోట్లా జరుగుతాయని, రాజశ్యామల యాగం విశిష్టమైనదని తెలిపారు. రాజులతో పాటు సామాన్యులను అనుగ్రహించే రాజశ్యామల యాగం కఠినమైన భీజాక్షరాలతో కూడినదని వివరించారు. మహా శక్తివంతమైన రాజశ్యామల యాగ ఫలితం ముఖ్యమంత్రి కేసీఆర్ కుటుంబానికే కాదని, యావత్ రాష్ట్రానికీ ఉంటుందని చెప్పారు. తెలంగాణ రాష్ట్రం సస్యశ్యామలమైందన్నా, హైదరాబాద్ మహానగరంగా అభివృద్ధి చెందిందన్నా గతంలో కేసీఆర్ చేసిన రాజశ్యామల యాగం ఫలితమేనని అన్నారు. మహాభారతం చదివిన జ్ఞాని కేసీఆర్ అని అభివర్ణించారు. ముఖ్యమంత్రులు ఎందరో తనకు తెలిసినా హైందవ తత్త్వం పరిపూర్ణంగా తెలిసిన నేత కేసీఆర్ మాత్రమేనని తెలిపారు. బ్రాహ్మణుల సంక్షేమాన్ని కోరుకున్న కేసీఆర్ కుటుంబానికి రాజశ్యామల అనుగ్రహం పరిపూర్ణంగా ఉండాలని కోరుకుంటున్నట్లు చెప్పారు. శ్రీ శారదా స్వరూప రాజశ్యామల అమ్మవారు కొలువై ఉన్న ఏకైక పీఠం విశాఖ శ్రీ శారదాపీఠమేనని స్పష్టం చేసారు. హిమాలయాల్లో మహాత్ముల చెంత అమ్మవారి ఉపాసన పొందానని తెలిపారు. కేసీఆర్ కుటుంబం, బంధు మిత్రులతో పాటు రాజ్యసభ సభ్యులు జోగినపల్లి సంతోష్ తదితరులు యాగంలో పాల్గొన్నారు.

**శాస్త్రోక్తంగా యాగానికి అంకురార్పణ**

తెలుగు రాష్ట్రాల సర్వతో ముఖాభివృద్ధిని, సస్యశ్యామలం కావాలని, ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని కోరుకుంటూ తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ తలపెట్టిన ఈ యాగానికి రాజశ్యామలా సహిత సుబ్రహ్మణ్యేశ్వర యాగంగా నామకరణం చేసారు. శాస్త్రోక్తంగా ప్రారంభమైన యాగం మూడు రోజులపాటు కొనసాగుతుంది. ఉదయం గోపూజ అనంతరం (మిగతా 2లో)

## ఏజెన్సీలో తప్పని డోలి కష్టాలు

ఏజెన్సీలో డోలి కష్టాలు తప్పడం లేదు. ఏజెన్సీలో ఉండే గర్భిణి మహిళలు అష్టకష్టాలు పడి మరీ బిడ్డలకు జన్మనిస్తున్నారు. పురిటి నొప్పులు వస్తే రహదారులు సరిగా లేక డోలిలోనే ఆస్పత్రికి తరలించాల్సిన పరిస్థితి. తాజాగా అరకులోయ మండలం ఇరగాయ పంచాయితీ జరిమానుగూడ గ్రామంలో పోయ స్వాతి అనే నిండు గర్భిణికి పురిటి నొప్పులు రావడంతో వైద్యం కోసం డోలీమోతలోనే బంధువులు ఆసుపత్రికి తరలించారు. గర్భిణీ స్వాతిని సుమారు 7 కిలోమీటర్ల దూరం వరకు డోలిమోతలో ఆస్పత్రికి తరలించారు. జరిమానుగుడ గ్రామం నుంచి అరకులోయ మండలం గన్నెల వైద్య కేంద్రానికి రహదారి సౌకర్యం లేకపోవడంతో డోలి కష్టాలు తప్పడం లేదు. ప్రస్తుతం గర్భిణి ఆసుపత్రిలో వైద్యుల పర్యవేక్షణలో సురక్షితంగా ఉంది. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి తమ గ్రామానికి రహదారి సౌకర్యం కల్పించాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేస్తున్నారు.



## సీఎం పర్యటనకై కమిషనర్ ప్రత్యేక పరిశీలన



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** విశాఖ నగరంలో 25వ ఇంటర్నేషనల్ కాంగ్రెస్ ఆన్ ఇరిగేషన్ అండ్ డ్రైనేజ్ కార్యక్రమాలకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి విశాఖ నగరంలో పర్యటించనున్నందున అవసరమగు పరిశుభ్రతా జాగ్రత్తలు పాటించాలని జివిఎంసి కమిషనర్ సిఎం సాయికాంత్ వర్మ పేర్కొన్నారు. బుధవారం ఆయన సీఎం పర్యటన రహదారులను జివిఎంసి అధికారులతో కలిసి పరిశీలించారు.

ముందుగా కమిషనర్, నవంబర్ 2 నుండి 8 వరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఇండియన్ నేషనల్ కమిటీ ఆన్ ఇరిగేషన్ అండ్ డ్రైనేజ్ కలిసి నిర్వహిస్తున్న 25 వ ఇంటర్నేషనల్ కాంగ్రెస్ ఆన్ ఇరిగేషన్ అండ్ డ్రైనేజ్ మరియు 74 వ ఐఈసి మీటింగ్ ఆఫ్ ఇంటర్నేషనల్ కమిషన్ ఆన్ ఇరిగేషన్ అండ్ డ్రైనేజ్ కార్యక్రమాలలో పాల్గొనందుకు ఆంధ్ర రాష్ట్ర ముఖ్యమంత్రి వై.యస్ జగన్మోహన్ రెడ్డి విశాఖ నగరానికి రానున్నందున, సీఎం నగర పర్యటన (మిగతా 2లో)

### నేడు సీఎం విశాఖ రాక

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** రుషికొండ రాడిసన్ బ్లూ రిసార్ట్‌లో 25వ ఇంటర్నేషనల్ కమిషన్ ఆన్ ఇరిగేషన్ అండ్ డ్రైనేజ్ కాంగ్రెస్ ప్లీనరీ (ఐసీఐడీ) ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొననున్న ముఖ్యమంత్రి ఉదయం 7.35 గంటలకు తాడేపల్లి నివాసం నుంచి బయలుదేరి విశాఖ చేరుకుంటారు. అక్కడ రుషికొండ రాడిసన్ బ్లూ రిసార్ట్‌లో 25వ ఇంటర్నేషనల్ కమిషన్ ఆన్ ఇరిగేషన్ అండ్ డ్రైనేజ్ కాంగ్రెస్ ప్లీనరీ (ఐసీఐడీ) ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన నున్న ముఖ్యమంత్రి, అనంతరం మధ్యాహ్నం తాడేపల్లి నివాసానికి చేరుకుంటారు.

## ఎల్‌పీజీ గ్యాస్ సిలిండర్ నుంచి ఎల్ఐసీ వరకు కొత్త రూల్స్..!



ప్రస్తుతం దేశంలో పండుగ సీజన్ నడుస్తోంది. ఇలాంటి పరిస్థితిలో ప్రభుత్వం, బ్యాంకులు వంటివి తీసుకునే నిర్ణయాలతో మన బడ్జెట్‌పై తీవ్ర ప్రభావం చూపుతాయి. క్యాలెండర్‌లో నెల మారగానే దేశంలోనూ రూల్స్ మారుతుంటాయి. నవంబర్‌లోనూ చాలా మార్పులే వచ్చాయి.

**పెరిగిన గ్యాస్ ధరలు** : గ్యాస్ సిలిండర్ ధరలు పెరిగాయి. అవి కూడా నవంబర్ 1 అంటే అమలు అయింది. దేశంలో 19 కిలోల కమర్షియల్ సిలిండర్ ధర 103.50 రూపాయలు చొప్పున పెరిగింది. దీంతో ఈ పండుగ సీజన్‌లో బయటి ఆహార పదార్థాల ధరలు పెరిగే అవకాశం ఉంది. ఈ రోజు నుంచి, ఢిల్లీలో 19 కిలోల కమర్షియల్ ఎల్‌పీజీ సిలిండర్ ధర 1,833 రూపాయలు, ముంబైలో 1,785.50 రూపాయలు, కోల్‌కతాలో 1,943 రూపాయలు, చెన్నైలో 1,999.50 రూపాయలు, హైదరాబాద్‌లో 1,863.50 రూపాయలు, విజయవాడలో 1,796 రూపాయలకు పెరిగింది. ఇళ్లలో వంటకు ఉపయోగించే డొమెస్టిక్ ఎల్‌పీజీ ధర మారలేదు, పాత రేటునే ఓఎంసిలు కొనసాగించాయి. 14 కిలోల గ్యాస్ సిలిండర్ హైదరాబాద్‌లో రూ.955, విజయవాడలో రూ.944.50 గా ఉంది.

**జీఎస్టీలో మార్పు:** నవంబర్ 1, నుంచి 30 తేది వరకూ అంటే ఈ ముప్పయి రోజుల్లో దేశంలో100 కోట్ల రూపాయల కంటే ఎక్కువ టర్నోవర్ ఉన్న వ్యాపారాలు ఇ-వాయిస్ పోర్టల్‌లో జీఎస్టీ ఇన్‌వాయిస్‌లను అప్‌లోడ్ చేయాలి. ఈ నిర్ణయాన్ని జీఎస్టీ అథారిటీ సెప్టెంబర్‌లోనే తీసుకుంది. అయితే, ఈ ముప్పయివ తేదీలోపు ఆ ఇన్‌వాయిస్‌లోనూ అప్‌లోడ్ చేయాల్సిందేనని నిర్ణయించింది.

**ఏటీఎఫ్ రేటు తగ్గింది:** ఈ పండుగ సీజన్‌లో విమాన ఇంధనం ధరను తగ్గించారు. అది కూడా నేటి నుంచి అమలవుతుంది. రాజధాని ఢిల్లీలో ఏటీఎఫ్ ధర కిలోలీటర్‌కు రూ. 6,854.25 తగ్గి రూ. 1,11,344.92కు చేరింది. ముంబైలో కిలోలీటర్ రూ.1,19,884.45 కాగా, కోల్‌కతాలో రూ.1,04,121.89కు చేరింది. అలాగే, చెన్నైలో కిలోలీటర్ రూ.1,15,378.97కు లభిస్తుంది.

**ఈక్విటీ డెరివేటివ్స్ ఛార్జీల పెంపు** : బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్ ఈక్విటీ డెరివేటివ్స్ విభాగంలో (మిగతా 2లో)

## విజయ సాయి రెడ్డివి బ్లాక్ మెయిల్ వ్యాఖ్యలు

### ఎంపి జీవీఎల్ నరసింహా రావు




**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** వైసీపీ రాజ్య సభ సభ్యుడు విజయ సాయి రెడ్డి వ్యాఖ్యలు బ్లాక్ మెయిల్ వ్యాఖ్యలు మాదిరిగా వున్నాయి అని బీజేపీ రాజ్య సభ సభ్యుడు జీవీఎల్ నరసింహా రావు పేర్కొన్నారు. ఆశీల మెట్ట గాంధీ పార్కు వద్ద బీజేపీ మహిళా మోర్చ అధ్వర్యంలో బుధవారం జరిగిన ధర్నాలో ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు మద్యం విధానం పై చేసిన ఆరోపణలకు వైసీపీ సరైన సమాధానం చెప్పలేక అనుచిత వ్యాఖ్యలు చేయడం అవివేకం అన్నారు. జాతీయ పార్టీ మహిళా నేత పై ఇష్టానుసారం వ్యాఖ్యలు చేయడం సరికాదు అన్నారు. రాష్ట్ర ఉపాధ్యక్షుడు పి.విష్ణు కుమార్ రాజు మాట్లాడుతూ, విజయ సాయి రెడ్డి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. మద్యం వ్యాపారంలో 30 లక్షల కోట్ల మేరకు అవినీతి జరుగుతుంది అన్నారు. దీనిపై సీబీఐ విచారణకు వైసీపీ డిమాండ్ చేయాలి అని సూచించారు. ఎన్నికల (మిగతా 2లో)

## తూర్పుకోస్తా రైల్వేలో ప్రమాదాల పరంపర



**విజయనగరం, (విశాఖ సమాచారమ్):** ఆంధ్రప్రదేశ్‌లోని విజయనగరం జిల్లాలో జరిగిన రైలు ప్రమాదంలో 13 మంది ప్రాణాలు కోల్పోగా, 38 మంది గాయపడ్డారు, రైల్వే భద్రతా వ్యవస్థలోని లోపాలను మళ్లీ ఎత్తిచూపారు. విశాఖపట్నం-పలాస ప్యాసింజర్, విశాఖపట్నం-పలాస ప్యాసింజర్, విజయనగరం-విశాఖపట్నం లైన్‌లో విశాఖపట్నం నుండి 36 కిలోమీటర్ల దూరంలో ఉన్న కంటకపల్లి స్టేషన్‌లో విశాఖపట్నం-రాయగడ ప్యాసింజర్‌ను ఢీకొట్టింది. జూన్‌లో ఒడిశాలోని బాలాసోర్ జిల్లాలో మూడు రైళ్లు ఢీకొన్న ఘోర ప్రమాదంలో కనీసం 275 మంది మరణించిన తర్వాత ఈ ప్రమాదం జరిగింది. రెండు ప్రమాదాలలో మానవ తప్పిదం ఒక సాధారణ అంశం కావచ్చు. "సిగ్నలింగ్ జోక్యం" ఒడిశాలో ప్రమాదానికి దారితీయవచ్చు, విజయనగరంలో "సిగ్నల్ జంప్" కారణమని అనుమానిస్తున్నారు. రెండు ప్రమాదాల్లో, కవాచ్ - స్వదేశీంగా అభివృద్ధి చేసిన రైలు ఢీకొనడం ఎగవేత వ్యవస్థ - రైళ్లలో అందుబాటులో లేదు. రైలు భద్రతా నిబంధనలను అమలు చేయడంలో భారతీయ రైల్వేలోని ఉన్నతాధికారులు విఫలమ య్యారా అనే ప్రశ్నలను ఈ విషాదం లేవనెత్తింది. ఒడిశా ప్రమాదం విషయంలో కూడా, భారతదేశం యొక్క అత్యంత ఘోరమైన ప్రమాదంలో మరొకటి అలాంటి ప్రమాదం జరగదని ప్రజలకు భరోసా ఇవ్వడానికి ప్రభుత్వం ఎటువంటి చురుకైన మరియు తీవ్రమైన ప్రచారం చేయలేదు.

రైల్వేల పనితీరును వేధిస్తున్న లోతైన మరియు దీర్ఘకాలిక సమస్యలను విశ్లేషించాలి. సిగ్నలింగ్ మరియు టెలికమ్యూనికేషన్స్ నెట్‌వర్క్‌ను అప్‌గ్రేడ్ చేయడంతో పాటు మానవ వనరుల అభివృద్ధికి ప్రాముఖ్యత ఇవ్వలేదనే అభిప్రాయం ఉంది. ఏప్రిల్ 2022 మరియు జూన్ 2023 మధ్య దాదాపు 1.12 లక్షల మంది అభ్యర్థులను ఎంప్యానెల్ చేసిన తర్వాత కూడా, కార్యాచరణ భద్రతకు సంబంధించిన పోస్టుల కోసం, జూలై 1, 2023 నాటికి దాదాపు 53,180 పోస్టులు ఇంకా ఖాళీగా ఉన్నాయి. దాదాపు 11,100 స్థాయికి ఇంటర్‌లాకింగ్ వంటి చర్యలు ఉన్నాయి. క్రాసింగ్ గేట్లు (మే 31, 2023 నాటికి), మానవ లోపాలను తగ్గించడానికి ట్రాక్ మెషీన్‌ల ద్వారా ట్రాక్-లేయింగ్ యాక్టివిటీని యాంత్రీకరించడం, మానవ వైఫల్యం కారణంగా ప్రమాదాలను తొలగించడానికి 6,427 స్టేషన్‌లలో పాయింట్లు మరియు సిగ్నల్‌ల యొక్క కేంద్రీకృత ఆపరేషన్‌తో విద్యుత్ లేదా ఎలక్ట్రానిక్ ఇంటర్ లాకింగ్ సిస్టమ్‌ను అందించడం, మరియు రైల్వే వ్యవస్థ పనితీరును, ముఖ్యంగా భద్రతను మెరుగుపరచడానికి, కీలకమైన భద్రతా ఆస్తుల భర్తీ, పునరుద్ధరణ మరియు అప్‌గ్రేడేషన్ కోసం రాష్ట్రీయ రైల్ సంరక్ష కోష్ అమలు. అయితే ప్రాణాలు పోతున్నప్పుడు ఈ చర్యలకు విలువ ఉండదు. కనీసం, అటువంటి ప్రమాదం జరిగినప్పుడు, డివిజనల్ స్థాయిలోనే సీనియర్ రైల్వే మేనేజ్‌మెంట్‌కు జవాబుదారీతనం ఉండాలి. ప్రతి నిమిషం కమ్యూనికేషన్‌ను క్యాప్చర్ చేసే ప్రతి రైలులో సాంకేతికతను ఇన్‌స్టాల్ చేయడంతో పాటు, రైల్వే బోర్డు సభ్యులు (మిగతా 2లో)

# నాని, ఆర్జీవీ, సంయుక్త మీనన్‌లతో జీ తెలుగు కుటుంబం అవార్డ్స్ పార్ట్-2




**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** తెలుగు ప్రేక్షకులకు అంతులేని వినోదాన్ని అందించేందుకు ఎల్లవేళలా కృషిచేసే ఛానల్ జీ తెలుగు. నటీనటుల ప్రతిభను ప్రోత్సహించేందుకు ప్రతి సంవత్సరంవలె 2023 సంవత్సరానికిగానూ ఇటీవలే టాలీవుడ్ ప్రముఖ తారలు, బుల్లితెర నటీనటుల మధ్య అంగరంగ వైభవంగా జీ తెలుగు కుటుంబం అవార్డ్స్ ఉత్సవాన్ని నిర్వహించింది.

ప్రేక్షకులను మంత్రముగ్దులను చేసేలా ద్రౌపదిగా నయని నటన, రష్మీ, కావ్య కళ్యాణ్ రామ్ ల అద్భుతమైన ప్రదర్శనతో ప్రేక్షకులను ఉర్రూతలూగించారు. ఉత్తమ యాంకర్, ఎవర్ గ్రీన్ కపుల్, పాపులర్ మేల్ ఫేస్ వంటి అవార్డులతో పాటు మరిన్ని అవార్డులతో నటీనటులను సత్కరించింది జీ తెలుగు. సరదాగా సాగిన ఈ కార్యక్రమానికి బుల్లితెర నటీనటులతోపాటు టాలీవుడ్ తారలు, ప్రముఖులు హాజరై మరింత కళను జోడించారు. నవంబర్ 5న సాయంత్రం 6 గంటలకు జీ తెలుగులో ప్రసారమయ్యే జీ కుటుంబం అవార్డ్స్ పార్ట్-2లో నైట్ ఆఫ్ గ్లిట్జ్ అండ్ గ్లామర్ ను సెలబ్రేట్ చేసుకుంది.

అంగరంగ వైభవంగా సాగిన ఈ కార్యక్రమంలో ప్రముఖ సినీ తారలు సంయుక్త మీనన్, సుహాస్, పాయల్ రాజ్పుత్, తరుణ్ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ వైద్యాలయంలో ఆరోగ్య పరీక్షా కేంద్రం



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** పట్టణంలోని ఎన్టీఆర్ వైద్యాలయంలో ప్రధాన మంత్రి ఆయుష్మాన్ భారత్ పథకం క్రింద సుమారు కోటి రూపాయలతో మంజూరు చేసి నిర్మించబడిన కేంద్రీకృత ప్రజా ఆరోగ్య పరీక్షా కేంద్రంప్రారంభోత్సవ కార్యక్రమ%శీ%లో రాష్ట్ర పరిశ్రమలు , పెట్టుబడుల శాఖ మంత్రి గుడివాడ అమరనాథ్ , అనకాపల్లి పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ సత్యవతి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.ముందుగా మంత్రి గుడివాడ ఎంపీ సత్యవతి చేతుల మీదుగా సెంటర్ ను ప్రారంభించడం జరిగినది.అనంతరం ఎంపీ మాట్లాడుతూ గతంలో బయాలజికల్ సంబంధించిన పరీక్షలు జిల్లా ఆసుపత్రిలో లభించేవి కావని, టెస్టు ల నిమిత్తం ప్రజలు కేజీహెచ్ హాస్పిటల్ కి వెళ్ళవలసి వచ్చిందని,ఈ సెంటర్ నిర్మాణం ద్వారా ఇకమీదట టెస్టులన్నీ అనకాపల్లి ఎన్టీఆర్ వైద్యాలయంలో లభిస్తాయి అన్నారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి జిల్లా కలెక్టర్ రవి సుభాష్ పటాన్ శెట్టి, ఏపీ ఐడబ్ల్యు చైర్మన్ దంతులూరి దిలీప్ కుమార్ , ఎంపీపీ గొర్లి సూరి బాబు ,అనకాపల్లి జిల్లా ఆస్పత్రి కమిటీ సభ్యులు డాక్టర్ రామ్మూర్తి ,రత్నకుమారి , మురళీకృష్ణ అనకాపల్లి జిల్లా వైఎస్సార్ సీపీ పార్టీ అధ్యక్షులు బొడ్డేడ ప్రసాద్ , అనకాపల్లి జిల్లా వైస్సార్సీపీ పార్టీ గ్రీవెన్స్ సెల్ అధ్యక్షులు డాక్టర్ కె విష్ణుమూర్తి , డీసీ హెచ్ ఎస్, డిఎంహెచ్వో , అనకాపల్లి పట్టణ వైస్సార్సీపీ పార్టీ అధ్యక్షులు జానకిరామ్ రాజు, పట్టణ యువజన అధ్యక్షులు జాజుల రమేష్ ,వార్డ్ కార్పొరేటర్లు,మరియు వైస్సార్సీపీ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**పంచాంగం**

గురువారం 02-11-2023
శోభకృత్ నామ సంవత్సరము
దక్షిణాయణం శరదృతువు
ఆశ్వయుజ మాసం

| | |
|---|---|
| తిథి | : బ. పంచమి రా. 11.05 |
| నక్షత్రం | : మృగశిర ఉ. 07.38 |
| వర్జ్యం | : ప. 03.40 ల 05.18 |

# చంద్రబాబు విడుదలపై హర్షాతిరేకాలు



**రాంబిల్లి, (విశాఖ సమాచారమ్):** స్కిల్ స్కామ్ కేసులో అరెస్ట్ మాజీ ముఖ్యమంత్రి, టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు మంగళవారం రాజమహేంద్రవరం సెంట్రల్ జైల్ నుంచి బెయిల్‌పై విడుదలయైన సందర్భంగా రాంబిల్లి మండలం రాజకోడూరు గ్రామంలో రాష్ట్ర బిసి సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి కసిరెడ్డి ప్రసాద్ ఆధ్వర్యంలో టిడిపి శ్రేణులు బాణసంచా కాల్చి సంబరాలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రబాబు నాయుడును అన్యాయంగా అక్రమంగా అరెస్టు చేసి జైల్లో ఉంచి మానసిక క్షోభకు, అనారోగ్యానికి గురిచేసి, అనవసరమైన అక్రమ కేసులు బనాయించి అనారోగ్యానికి గురిచేసి, అనవసరమైన అక్రమ కేసులు బనాయించడంతో అనేక రకాలుగా ఇబ్బందులు పడ్డారన్నారు. రానున్న ఎన్నికల్లో కచ్చితంగా టిడిపిని ప్రజలు గెలిపించుకోవడానికి సిద్ధంగా ఉన్నారని అన్నారు.

# యువతుల కోసం 'ప్లాటినమ్ ఎవారా' సమకాలీన ఆభరణాలు



**హైదరాబాద్, (విశాఖ సమాచారమ్):** మహిళలు ఎప్పుడూ మహారాణులే. ఆధునిక సమాజంలో అది కాస్త ఇంకా ఎక్కువనే చెప్పాలి. ఎందుకంటే, తమ మనస్సు చెప్పేది వింటూ సొంత మార్గాన్ని ఏర్పరచుకోవడానికి ఆధునిక మహిళలు వెనుకంజ వేయడంలేదు. ప్రయాణం అనేది స్వీయ ఆవిష్కరణతో ప్రారంభమవుతుంది. యువతులు తమ రెక్కలను 'బికమింగ్ మి' వైపు వడివడిగా అడుగులు వేస్తున్నారు. ఈ ప్రత్యేకమైన ప్రయాణంలో ప్రతి మైలురాయి ప్రామాణికమైన లోహంతో మాత్రమే గుర్తించాల్సి ఉంది. ఈ విధంగా అరుదైన, విలువైనదిగా 'ప్లాటినమ్'ను గుర్తించవచ్చు. యువతుల ఎంపిక చేసుకునే లోహం సమకాలీన డిజైన్ తో ఉండాల్సిన అవసరం ఉంది.

నక్షత్రాల నుంచి పుట్టిన 'ప్లాటినం' ఈ గ్రహంపై ఉన్న అరుదైన లోహాలలో ఒకటిగా చెప్పొచ్చు. ప్లాటినం అనేది అరుదైనది. అసాధారణమైనది. పీజీఐ ఇండియా ప్లాటినం ఎవరా మహిళల సంతోషం కోసం కొత్త సేకరణను ప్రారంభించింది. 95 శాతం స్వచ్ఛమైన ప్లాటినం నుంచి రూపొందించబడింది. కలలాంటి నమూనాలు, మోబియస్ లూప్ లు, గ్రూప్లు ప్రత్యేకమైన డిజైన్ కలదు. ఆమె తన జీవితాన్ని ఒక ఓపెన్ కాన్వాస్ గా భావిస్తుంది. ప్రతి అనుభవం ఊహించని కలలతో ఆనందాన్ని ఇస్తుంది.

ప్లాటినం ఎవారా క్యూరేటెడ్ సేకరణలో ప్రతి భాగం బోర్డ్ రూమ్ పవర్ డ్రెస్సింగ్ నుంచి మరింత క్లాసిక్, సున్నితమైన బ్రంచ్ సోయిరీకి సులభంగా మారవచ్చు. ఈ సేకరణలో ఆకర్షణీయమైన నెక్లెస్లు, ఆకట్టుకునే మణికట్టు నుంచి సంక్లిష్టంగా రూపొందించబడిన చెవిపోగులు, సొగసైన రింగ్ల వరకు అనేక రకాల డిజైన్లు ఉన్నాయి. ఈ డిజైన్లు క్లాసిక్ ఎత్నిక్ లుక్తో పాటు మరింత ఫార్మల్ కాక్టెయిల్ వేషధారణ రెండింటినీ ఎలివేట్ చేస్తాయి.

# భారతదేశంలో కొత్త ఎలివేటర్ టెస్టింగ్ టవర్, ల్యాబ్‌లతో టెస్టింగ్ స్టాండర్డ్‌లను ఎలివేట్ చేస్తున్న కోన్




**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** భారతదేశంలో కొత్త ఎలివేటర్ టెస్టింగ్ టవర్, ల్యాబ్‌లతో టెస్టింగ్ స్టాండర్డ్‌లను ఎలివేట్ చేస్తున్నది కోన్ అని కోన్ కార్పొరేషన్ ప్రెసిడెంట్, సీఈవో హెన్రిక్ ఎర్న్‌రూత్ తెలిపారు. పరిశ్రమలో ప్రముఖమైన హై-స్పీడ్ టెస్టింగ్ సౌకర్యాలు కల్పించనున్నామని తెలిపారు. కోన్ ఎలివేటర్స్ ఇండియా, కోన్ కార్పొరేషన్ పూర్తి యాజమాన్యంలోని అనుబంధ సంస్థ ఇదన్నారు. టవర్, ల్యాబ్‌లతో సహా అత్యాధునిక రీసెర్చ్, డెవలప్‌మెంట్ ఎలివేటర్ టెస్ట్ సదుపాయాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కొత్త సౌకర్యం భారతదేశంలోని కోన్ ప్రాంగణం అయిన చెన్నైకి సమీపంలోని శ్రీపెరంబుదూర్‌లో ఉందన్నారు.

టెస్ట్ టవర్ బహుళ షాఫ్ట్‌లను కలిగి ఉందన్నారు. వీటిలో చాలా వరకు ఎత్తైన, మధ్యస్థాయి పరిష్కారాలను ఎలివేటర్, ఎస్కలేటర్ భాగాల పరీక్ష కోసం ప్రయోగశాలలను పరీక్షించడానికి రీకాన్ఫిగర్ చేయవచ్చన్నారు. ఆర్ అండ్ డీకి బాధ్యత వహించే కోన్ టెక్నాలజీ సెంటర్ ద్వారా సెటప్ చేయబడి, నిర్వహించబడుతున్న సదుపాయం, ప్రపంచంలోని మొట్టమొదటి డిజిటల్‌గా కనెక్ట్ చేయబడిన ఎలివేటర్ అయిన కోన్ డీఎక్స్ ని కలిగి ఉందన్నారు. టెస్ట్ టవర్, ఆర్ అండ్ డీ పరీక్ష ప్రక్రియలు, పరికరాలు అత్యధిక భద్రత నాణ్యమైన ఉత్పత్తులు పరిష్కారాలను నిర్ధారించడానికి వివిధ రకాల నాణ్యత విశ్వసనీయత పరీక్షలను నిర్వహించడం కోసం నిర్మించబడ్డాయని తెలిపారు.

గత 39 సంవత్సరాలుగా ఎలివేటర్ తయారీలో గొప్ప చరిత్రతో భారతదేశంలోని కోన్ ఇప్పుడు ఎస్కలేటర్ ఉత్పత్తిలోకి ప్రవేశించడం ద్వారా తన పోర్ట్‌ఫోలియోను విస్తరిస్తోందని తెలిపారు. ఇన్నోవేషన్-ఆధారిత విధానాన్ని ప్రభావితం చేస్తూ కోన్ తన ఇంజినీరింగ్ ఎక్సలెన్స్‌ను చెన్నై సమీపంలోని ప్రపంచ-స్థాయి ఎలివేటర్ తయారీ కేంద్రంలో వినియోగదారులకు అత్యాధునిక నిలువు రవాణా పరిష్కారాలను అందించడానికి ఉపయోగించుకుంటుందని తెలిపారు.

# మాన్యావర్ బ్రాండ్‌కు అంబాసిడర్‌గా గ్లోబల్ స్టార్ రామ్ చరణ్




**జాతీయం, (విశాఖ సమాచారమ్):** భారతదేశంలో పురుషుల ఫ్యాషన్ సెలబ్రేషన్ వేరే అందరికి గుర్తుకువచ్చే అగ్రగామి బ్రాండ్ మాన్యావర్. అలాంటి ఈ బ్రాండ్ ఇప్పుడు తమ బ్రాండ్ అంబాసిడర్ గా గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ ను ప్రకటించింది. ఇది పెళ్లిళ్ల మరియు పండుగల సీజన్. ఈ సీజన్‌లో తమ ఉత్పత్తులను మరింత మందికి చేరవేసేందుకు TaiyaarHokarAiye అనే కొత్త క్యాంపెయిన్ ను మాన్యావర్ మొదలుపెట్టింది. సమకాలీన భారతదేశ యొక్క స్వరూపాన్ని... ఇంకా చెప్పాలంటే దేశం యొక్క సంస్కృతి సంప్రదాయలను ప్రతిబింబించేలా ఉంటారు రామ్ చరణ్. ఆయన ఎలా అయితే మన సంప్రదాయాలకు నిలువుటద్దంలా కన్పిస్తారో, అలాగ మాన్యావర్ కూడా అలాంటి ఆలోచనలతోనే ఎల్లప్పుడూ ముందుకు వెళ్తుంటుంది. అంతేకాకుండా రామ్ చరణ్ యొక్క తేజస్సు మరియు అపారమైన ప్రజాదరణ మాన్యావర్ యొక్క గొప్ప సాంస్కృతిక సౌందర్యం మరియు వారసత్వానికి వినూత్న కోణాన్ని తీసుకువస్తాయి.

ఈ క్యాంపెయిన్ ఫిల్మ్ తండ్రీ కొడుకుల బంధం గురించి అద్భుతంగా ఆవిష్కరించేలా ఉంటుంది. ఒక తండ్రి తన కుమారుని వివాహ సన్నాహాల్లో పూర్తిగా మునిగిపోవడాన్ని చూపిస్తుంది.

కొడుకు ఆనందకరమైన జీవితాన్ని తండ్రి మెచ్చుకుంటున్నప్పుడు, అతని హృదయం ఆనందంతో నిండిపోతుంది. ఎన్నో ఏళ్లుగా ఎంతో విలువైన క్షణాలను అందించిన తండ్రి ప్రేమ అమూల్యమైన ఆనందాన్ని ఇస్తుంది. మారుతున్న కాలానికి అనుగుణంగా కుటుంబానికి మొదటి స్థానం ఇవ్వడం వరకు, ఈ ఫిల్మ్ తండ్రి మరియు కొడుకుల మధ్య రోజురోజుకి మరింతగా బలపడుతున్న అనుబంధాలను చూపిస్తుంది. ఇది మార్గదర్శకత్వం, బాధ్యత మరియు అవగాహన యొక్క శాశ్వతమైన కుటుంబ విలువలకు ప్రతీక. ఇది మీకు శక్తివంతమైన సందేశాన్ని ఇస్తుంది.

# (మొదటి పేజీ తరువాయిలు)

## కేసీఆర్ దంపతులచే హైదరాబాద్‌లో రాజశ్యామల యాగం

కేసీఆర్ దంపతులు యాగశాల ప్రవేశం చేసారు. గణపతి పూజ, పుణ్యాహవచనం, పంచగవ్య ప్రాసనతో యాగానికి అంకురార్పణ జరిగింది. కేసీఆర్ దంపతులు పీఠాధిపతులు స్వరూపానందేంద్ర స్వామికి సాష్టాంగ నమస్కారం చేసి యాగంలో ఆసీనులయ్యారు. గురు ఆజ్ఞ తీసుకుని యాగాన్ని ప్రారంభించారు. కేసీఆర్ దంపతులతో స్వరూపానందేంద్ర స్వామి యాగ సంకల్పం చెప్పించారు. విశాఖ శ్రీ శారదాపీఠ అధిష్టాన దైవం రాజశ్యామల అమ్మవారికి స్వరూపానందేంద్ర స్వామి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా రాజశ్యామల అమ్మవారిని వనదుర్గ అవతారంలో ప్రత్యేకంగా అలంకరించారు. ప్రతిష్టాత్మకంగా చేపట్టిన యాగం నిర్విఘ్నంగా కొనసాగాలని ముక్కోటి దేవతలను ప్రార్థిస్తూ అస్త్ర రాజార్చన, కర్కరీయ స్థాపన నిర్వహించారు. అఖండ స్థాపన అనంతరం అగ్నిమథనం చేసి యాగశాలలో అగ్నిని ప్రతిష్టించారు.

## సీఎం పర్యటనకై కమిషనర్ ప్రత్యేక పరిశీలన

రోడ్డు మార్గాలలో, మధురవాడ ఐటీ సెజ్ హిల్-3 నందు హెలిపాడ్ ప్రదేశం నుండి రాడిసన్ బ్లూ హోటల్ వరకు చేపడుతున్న పరిశుభ్రతా కార్యక్రమాలను, ఏర్పాట్లను పరిశీలించి, ఏర్పాట్లలో ఎటువంటి ఆటంకాలు, లోపాలు లేకుండా పరిశుభ్రతతో కూడిన పటిష్టమైన చర్యలను చేపట్టాలని జివిఎంసి అదనపు కమిషనర్ డాక్టర్ వై.శ్రీనివాసరావుకు , సంబంధిత అధికారులకు కమిషనర్ ఆదేశించారు.

ఈ పరిశీలనా కార్యక్రమంలో పర్యవేక్షక ఇంజనీర్ శాంసన్ రాజు, ప్రధాన వైద్యాధికారి డాక్టర్ బి.నరేష్ కుమార్, 2వ జోనల్ కమిషనర్ కె.కనకమహాలక్ష్మి, చీఫ్ సిటీ ప్లానర్ సురేష్, డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ ఆర్టికల్చర్ ఎం.దామోదర్ రావు, ఏసీపి శాస్త్రి, ఏ ఈ శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎల్‌పీజీ గ్యాస్ సిలిండర్ నుంచి ఎల్ఐసీ వరకు కొత్త రూల్స్..!

లావాదేవీల రుసుములు పెంచుతున్నట్లు అక్టోబరు 20వ తేదినే ప్రకటించింది. ఎస్&పి బిఎస్ఈ సెన్సెక్స్ ఫ్యూచర్స్ & ఆప్షన్స్‌లో ట్రేడ్ చేసే పెట్టుబడిదార్లపై ఇది నేరుగా ప్రభావం చూపే అవకాశం ఉంది.

**ల్యాప్ అయిన ఎల్ఐసీ పాలసీ రీ-ఓపెన్:** ఎల్ఐసీ పాలసీ ల్యాప్ అయినవారు, దాని పునఃప్రారంభించుకునేందుకు అక్టోబర్31 2023 వరకూ అవకాశం ఇచ్చింది. అయితే నిన్నటితో అది ముగిసింది. కాబట్టి లాస్ట్ డేట్‌ను పెంచుతూ ఈ రోజు కొత్త ప్రకటన రాకపోతే, లాప్స్ అయిన ఎల్ఐసీ పాలసీని కంటిన్యూ చేసేందుకు కొన్ని ఇబ్బందులు తప్పవు.

## విజయ సాయి రెడ్డివి బ్లాక్ మెయిల్ వ్యాఖ్యలు

తరువాత వైసీపీ నేతలు జైలుకి వెళతారు అని జోస్యం చెప్పారు. మహిళా మోర్చ ఉత్తరాంధ్ర జోనల్ ఇంఛార్జి కట్టా పద్మ, జిల్లా అధ్యక్షురాలు ఉమ్మిడి సుజాత, ఎస్ సి మోర్చ నేత మాధవి లత చార్లెస్ మాట్లాడుతూ, పురంధేశ్వరి పై అనుచిత వ్యాఖ్యలు చేసిన ఎం.పి.విజయ సాయి రెడ్డి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో కల్తీ మద్యం తాగి ఎంతోమంది ప్రాణాలు కోల్పోతున్నారు అని విచారం వ్యక్తం చేశారు. అనంతరం వారు విజయ సాయి రెడ్డి చిత్ర పటానికి మద్యంతో అభిషేకం చేసి, చెప్పులతో కొట్టారు. ఈ కార్యక్రమంలో బిజెపి విశాఖ అధ్యక్షుడు మేడ పాటి రవీంద్ర , నాయకులు దానేశ్, సాయి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## తూర్పుకోస్తా రైల్వేలో ప్రమాదాల పరంపర

రైల్వే వ్యవస్థ వెలుపలి నిపుణులు మరియు సాంకేతిక నిపుణుల నుండి తీసుకోబడేలా ప్రభుత్వం చూడాలి. త్వరలో, ఇది రైల్వే వ్యవస్థ యొక్క సమగ్ర పునరుద్ధరణను చేపట్టవలసి ఉంటుంది.

**అంతా నిర్లక్ష్యమే**

తూర్పుకోస్తా రైల్వే శ్రామిక యూనియన్ ఆధ్వర్యంలో డివిజనల్ రైల్వే హాస్పిటల్‌లో కార్మికులు మరియు రిటైర్డ్ రైల్వే ఎంప్లాయీస్ ఆరోగ్య భద్రత విషయంలో రైల్వే డాక్టర్లు వ్యవహరిస్తున్న నిర్లక్ష్యపు ధోరణికి వ్యతిరేకంగా ఈరోజు ధర్నా చేపట్టారు. రైల్వే హాస్పిటల్ వైద్యుడు డాక్టర్ మంగీలాల్ పనితీరుకు వ్యతిరేకంగా రైల్వే ఉద్యోగులు ఆందోళన వ్యక్తం చేశారు. విజయనగరంలో జరిగిన రైల్వే ప్రమాదంలో గాయపడిన ప్రయాణీకులకు సరైన వైద్య సేవలు చేయడంలో రైల్వే హాస్పిటల్ చీఫ్ మెడికల్ సూపరింటెండెంట్ జ్యోతి ఆధ్వర్యంలో సిబ్బంది సరిగా స్పందించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. గాయపడిన ప్రయాణీకులను విజయనగరం ప్రభుత్వ ఆసుపత్రికి విశాఖపట్నంలోని కింగ్‌జార్జి ఆసుపత్రికి మాత్రమే పెద్ద ఎత్తున తరలించారు. రైల్వే ఆసుపత్రిలో గాయపడిన వారికి వైద్యసేవలు చేసిన దాఖలాలు కనిపించడం లేదు.



విశాఖ సమాచారమ్
గురువారం 02-11-2023

# "కుబేర పచ్చ కుంకుమ"...!!

మన భారతదేశంలో "పసుపు-కుంకుమ"లను మంగళకరమైనవిగా, 'సౌభాగ్య'చిహ్నాలుగా భావించి, పవిత్రంగా చూసుకుంటారు !!

ఏ శుభకార్యానికైనా, పూజలకైనా, ముందుగా సిద్ధం చేసుకునేవి 'పసుపు-కుంకుమ"లే

పసుపులో పచ్చి పసుపు , కస్తూరి పసుపు, ఛాయ పసుపు, కొమ్ములు, దుంప పసుపు,అని పలు రకాలు

అలాగే కుంకుమలో కూడా పలు రకాలు వున్నాయి

ఎరుపు, ముదురు ఎరుపు,సింధూరపు రంగు, మీనాక్షీ కుంకుమ,( ఈ కుంకుమ మొగలి పూవుల సువాసనతో వుంటుంది.)మొ..!!..ఎక్కువగా వాడుకలో వున్నాయి..

కానీ 'కుంకుమ'లో 'ఆకుపచ్చ' రంగు కుంకుమ గురించి మనకు తెలీదు !!

దీనినే "కుబేరపచ్చ కుంకుమ" అంటారు ఈ కుబేరపచ్చ కుంకుమకు ఓ ప్రత్యేకత ఉంది పురాణాలలో వర్ణించబడిన ఈ కుంకుమ, 'కుబేరునికి చాలా ప్రీతికరమైనది'

అలాగే'పార్వతీదేవి'కి ప్రీతికరమైన రంగు కూడా, ఈ పచ్చ రంగే' ఈ కుంకుమ' గురించి శివపురాణం యిలా వివరించింది.

'పరమశివుని భక్తుడైన కుబేరుడు' ఒకసారి కైలాసానికి వెళ్ళాడట.

అక్కడ ఏకాంతంగావున్న శివపార్వతులను చూశాడట.

ప్రతిరోజూ దేవిని పవిత్రంగా ఆరాధించే కుబేరునికి ఆరోజు 'అంబిక' ను దర్శించగానే 'కామవికారానికి, లోనయ్యాడట ఒక్క క్షణం 'పార్వతీ దేవి'ని, తన భార్యగా ఊహించుకున్నాడట.

'సర్వజ్ఞాని' ఆ సర్వేశ్వరునికి, ఇది తెలియకుండా ఉంటుందా.

సర్వేశ్వరునికి కోపం వచ్చింది.

శివుని అర్ధభాగమైన సతీదేవి ఉగ్రురాలైంది శివపార్వతులిద్దరూ కుబేరుని వైపు ఉగ్రంగా చూశారు

ఆ చూపుల తీక్షణతకు, కుబేరుని దేహం కాలి కమిలిపోయిందట.

కుబేరుడు గడగడా వణికి పోయాడు.

పరమశివుని కాళ్ళ మీదపడి,మన్నించమని వేడుకున్నాడు మా ఇద్దరి కోపం వలన ఏర్పడిన యీ ఉగ్రత, మా ఇరువురి శాంత స్వరూపాలు ఒకటైనప్పుడు చల్లదనంగా మారుతుంది.

అప్పుడు ఆ చల్లదనమే నీ దేహాన్ని తాకి, నీ చర్మం కమిలిపోవడం తగ్గి మామూలు రూపం లభిస్తుంది అని పరమేశ్వరుడు కుబేరుని, దీవించాడు.

అప్పుడు కుబేరుడు పరమేశ్వరుడే గతి అని అనేక స్తోత్రాలతో, స్తుతించాడట.

త్వరగానే పార్వతీ పరమేశ్వరులు కుబేరుని కరుణించారట.

వారి అనుగ్రహంతో కుబేరునికి, స్వస్థత చేకూరిందట అయినా శరీరం కాలిన ప్రదేశాలలో, తప్పుకి శిక్ష గా, మచ్చలు శాశ్వతంగా వుండిపోయాయట.

పరమేశ్వరుని కంఠం చుట్టూగల నీలం వర్ణం, పార్వతీ దేవి పసిమి ఛాయ టఅంబిక మంగళరూపిణిగా దర్శనమిచ్చి నప్పుడు, పసుపు వర్ణంగానే దర్శనమిస్తుంది ఆ పసుపు వర్ణాన్ని, తన దేహానికి పసుపు నలుగుపెట్టి తీసిన పసుపుతో వినాయకమూర్తిని చేయడం మనకు తెలుసు.

ఈ నీల వర్ణం, ఆ పసుపు వర్ణం రెండూ కలసినప్పుడు, అక్కడ ఒక అద్భుతం జరిగిందట ఆ రెండింటి కరుణా కిరణాలు పడిన ప్రదేశంలోని మట్టి అంతా 'ఆకుపచ్చ'గా మారి పోయిందట.

నీలం పసుపు రంగులను మిశ్రం చేస్తే, ఆకుపచ్చ రంగు ఏర్పడుతుంది.

కుబేరుడు ఆ అకుపచ్చ మట్టి'ని తన శరీరానికి, పూసుకోగానే మాడి కమిలిన దేహమంతా, మామూలు స్థితిని పొంది, శివపార్వతుల ఆగ్రహంనుండి విముక్తి పొందాడట.

అంతే కాకుండా ఆ పచ్చమట్టిని తన పట్టణానికి తీసుకొని వెళ్ళి, నిత్యం శరీరానికి ధరించేవాడట.

ఆనాటి నుండి 'పచ్చరంగు' కుబేరునికి ప్రీతిపాత్రమయిందట.

'పచ్చరంగు కుంకుమ' కుబేర చిహ్నాంగా అయి, పురాణాలలో ఎంతో పవిత్రతను సంతరించుకుంది.


## విజిలెన్స్ అవగాహన వారోత్సవం
30 అక్టోబర్ నుండి 5 నవంబర్ 2023

"అవినీతికి నో చెప్పండి, దేశానికి కట్టుబడి ఉండండి"

➤ ఖాతాదారులకు విజ్ఞప్తి ◀

- దయచేసి చట్టబద్ధమైన చార్జీలకు మించి మరియు పైబడి ఎలాంటి చెల్లింపు చేయవద్దు.
- దయచేసి మీరు చెల్లించిన దానికి రశీదు / టికెట్ కావాలని అడగండి.
- రైల్వే ఉద్యోగి ఎవరైనా మిమ్మల్ని లంచం అడిగిన లేదా అవినీతికి పాల్పడిన దయచేసి మీ ఫిర్యాదు పంపండి సీనియర్ డిప్యూటీ జనరల్ మేనేజర్ ఈస్ట్ కోస్ట్ రైల్వే, చంద్రశేఖరపూర్, భువనేశ్వర్-751017, టెలిఫోన్ : 0674-2300230, ఫ్యాక్స్ నెం.0674-2301328 మరియు ఇ-మెయిల్ ఐడి : sdgm@ecor.railnet.gov.in
- దయచేసి ఫిర్యాదు నందు సంతకం చేయండి మరియు మీ సరియైన చిరునామా ఇవ్వండి. ఇ-మెయిల్ ఫిర్యాదునకు పూర్తి పోస్టల్ చిరునామాతో కూడిన సంతకం చేసిన కాపీ జతపరచుట తప్పనిసరి.
- ఒకవేళ మీ పేరును గోప్యంగా ఉంచాలి అనుకుంటే దయచేసి ఆ విషయం ఫిర్యాదులో తెలియచేయండి మరియు మీ ఫిర్యాదు మూసిన / సెక్యూర్డ్ కవరులో కవరు పైభాగమున "ప్రజా ప్రయోజనం బహిర్గతం క్రింద ఫిర్యాదు మరియు సమాచారకర్తల సంరక్షణ లేదా PIDPI" అని వ్రాసి సెక్రటరీ, సెంట్రల్ విజిలెన్స్ కమీషన్, సతర్కత భవన్ బ్లాక్-A, GPO, కాంప్లెక్స్ INA, న్యూఢిల్లీ - 110023 చిరునామకు పంపాలి.
- మీరు ఏదైనా రైల్వేలలోని అవినీతికి సంబంధించి ఫిర్యాదు చేయాలనుకుంటే, విజిలెన్స్ హెల్ప్‌లైన్ నెం. 8455885031 నకు మీరు ఫోన్ చేయండి & తెలియ చేయండి.

విజిలెన్స్ హెల్ప్‌లైన్ నెం. 8455885031
ఈస్ట్ కోస్ట్ రైల్వే
www.eastcoastrail.indianrailways.gov.in
PR-707/O/23-24


## PASSPORT MISSING

1. PALLA RAMA KRISHNA S/O NOOKARAJU and Aged about 20 years, and present Resident of RAMAYYAPATNAM Village, and S.RAYAVARAM Mandal, and Anakapalli Dist, and AP State and I stated a follows.

1 Further, I Submit that I had a passport bearing NO: U7126518. But I lost my passport on date: 23-10-2023 during my journey from RAMAYYAPATNAM to GOKULAPADU by Auto and I gave report to SHO S.RAYAVARAM on date 27-10-2023 and the police department gave a not traced memo after enquiry. So I request the officials of passport Authority to consider the above mentioned matter and kindly issue another passport to me. If my lost passport is traced in future, I will surrender that passport to your Authority. Hence this Affidavit.

Above contents of Affidavit are true and correct. If anything found as a false in any future point of time, I will be held liable to all legal consequences. Above Deponent Solemnly affirm and put Thumb/agnature before me.

Singature
P.Rama Krishna
Ramayapatnam Village
S.Rayavaram Mandalam
Anakapalli District.

## కార్తీక మాస ఉత్సవాల ఆహ్వాన పత్రికను ఆవిష్కరించిన మంత్రి అమర్నాథ్



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** స్థానిక ఎన్టీఆర్ స్టేడియంలో సుంకరమెట్ట జంక్షన్ వద్ద గల శ్రీ సత్యనారాయణ స్వామి వారి ఆలయంలో నవంబర్ 14 నుండి డిసెంబరు 12 వరకు జరుగు కార్తీకమాస ఉత్సవాల ఆహ్వాన పత్రికను ఆవిష్కరించిన మంత్రి, స్థానిక శాసనసభ్యులు గుడివాడ అమర్నాథ్ , పార్లమెంటు సభ్యురాలు డాక్టర్ సత్యవతమ్మ ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో ఏపీఇన్ ల్యాండ్ వాటర్ వేస్ బోర్డు చైర్మన్ దంతులూరి దిలీప్ కుమార్ ,ఎంపీపీ గొర్లె సూరిబాబు,దేవస్థానం చైర్మన్ కర్రి మహాలక్ష్మి నాయుడు, అనకాపల్లి జిల్లా వైస్సార్సీపీ పార్టీ గ్రీవెన్స్ అధ్యక్షులు డాక్టర్ కె. విష్ణుమూర్తి ,ధర్మ కర్తలు పెంటకోట అప్పలనాయుడు , ముకుందా ,తాడి నాగలక్ష్మి , డాక్టర్ రామ్మూర్తి , భీశెట్టి జగన్ , అనకాపల్లి వైస్సార్సీపీ పార్టీ పట్టణ అధ్యక్షులు మందపాటి జానకిరామరాజు , అధ్యక్షులు జాజుల రమేష్ ,ఉగ్గిన్నిపాలెం గ్రామ సర్పంచ్ గున్నయ్య నాయుడు , మరియు వైస్సార్సీపీ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఆడపిల్లలను సంరక్షించండి : మహిళలకు రక్షణ కల్పించండి



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** సమాజం అభివృద్ధి చెందాలంటే ఆడపిల్లల అవసరము ఎంతైనా ఉందని ప్రతివారు గుర్తించాలని డివిజనల్ రెవెన్యూ అధికారి ఏ.చిన్నికృష్ణ చెప్పారు. బుధవారం ఆర్డీవో కార్యాలయంలో నిర్వహించిన గర్భస్థ పిండ పరీక్షల నిరోధం, పిసి పిఎన్ డిటి చట్టంపై అమలుపై నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం సమాజంలో ఉన్న మూఢనమ్మకాలు, ఆడపిల్లల పట్ల వివక్షత కారణంగా బాల బాలికల లింగ నిష్పత్తి లో ఎక్కువ తేడాలు వస్తున్నాయన్నారు. దీనివలన సమాజంలో సాంఘిక కుటుంబ సమస్యలు ఏర్పడుతాయి అన్నారు. సమాజం అభివృద్ధి చెందాలంటే ఆడపిల్లల ప్రాధాన్యత అందరికీ తెలియజేయాలన్నారు. గర్భస్థ పిండ పరీక్షలు నిరోధానికి కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. అలాంటి పరీక్షలు చేసినా ప్రోత్సహించినా కఠిన శిక్షలు ఉంటాయని, లింగ నిర్ధారణ పరీక్షలు చేసిన డాక్టర్ కు రూ.50 వేలు జరిమానా తో పాటు మూడు నెలల జైలు శిక్ష కూడా ఉంటుందన్నారు. ముఖ్యంగా ప్రజలందరికీ ఆడపిల్లల ప్రాముఖ్యతను గూర్చి వివరించాలన్నారు. బాల్యవివాహాలు జరపకుండా అవగాహన కల్పించాలన్నారు.

ఈ సమావేశంలో అడిషనల్ డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ బాలాజీ, జిల్లా ఇమ్యునైజేషన్ ఆఫీసర్ డాక్టర్ వై. మురళీధర్, ఏపీపీ మృణాళిని, డిపిఆర్ఓ డి. సాయిబాబా, సమిధ స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు వీరభద్రరావు, హెల్త్ ఎడ్యుకేటర్స్ శివరామకృష్ణ లక్ష్మణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీ నేతలపై కొణతాల వెంకట్రావు తీవ్ర విమర్శలు



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** తెలుగుదేశం పార్టీ అధినేత జాతీయ పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడుకు స్కిల్ డెవలప్మెంట్ స్కాం కేసులో 53 రోజుల తర్వాత ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో అనారోగ్య కారణాలతో మధ్యంతర బెయిల్ మంజూరు చేసినప్పటికీ జగన్ రెడ్డి ప్రభుత్వానికి సంతృప్తి లేకపోవడంతో మీడియాతో మాట్లాడకూడదు, సభలు సమావేశాలు పెట్టకూడదు నిరంతరం ఇద్దరు డిఎస్పీలు పర్యవేక్షణలోనే ఉండాలని సిఐడి అధికారులు నిబంధనలు పెట్టి ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారని రాజ్యాంగ విలువలను తుంగలో తొక్కుతున్నారని తెలుగుదేశం పార్టీ అనకాపల్లి పార్లమెంట్ మీడియా కోఆర్డినేటర్ కొణతాల వెంకటరావు వైసిపి ప్రభుత్వం పై విరుచుకుపడ్డారు. జగన్ రెడ్డి కక్ష సాధింపు చర్యల్లో భాగంగా కేసులు మీద కేసులు పెడుతూ రాజకీయంగా చంద్రబాబుని ఎదుర్కొనే దమ్ము లేక పిరికిపందలా ఉత్తర కుమారు ప్రగల్భాలు పలుకుతున్నారని, రానున్న ఎన్నికల్లో అన్ని రకాల సర్వేలో ఓటమి తప్పదని తెలుసుకునే 27 లక్షల దొంగ ఓట్లను ప్రభుత్వ యంత్రాంగాన్ని వినియోగించుకొని ఎలక్షన్ కమిషన్ను తప్పుదోవ పట్టిస్తూ మరోసారి అధికారంలోకి రావడానికి ఉన్న దొడ్డుదారులన్నీ వెతుక్కుంటున్నారని విమర్శించారు. మధ్యంతర బెయిల్ పై విడుదలైన సందర్భంగా చంద్రబాబు నాయుడుకి రాష్ట్ర ప్రజలు చిన్నల నుండి పెద్దల వరకు ఆనందంతో హర్షం వ్యక్తం చేశారని అన్నారు. ప్రజల స్పందన చూసి ఓర్వలేక వైసీపీ నాయకులు దిగజారుడు చేస్తున్నారని అది మంచి పద్ధతి కాదని అన్నారు. సమావేశంలో తెలుగు యువత అనకాపల్లి జిల్లా అధికార ప్రతినిధి బొడ్డేడ మురళితదితరులు పాల్గొన్నారు.

# యలమంచిలి పట్టణంలో చైర్‌పర్సన్ రమాకుమారి విస్తృత పర్యటన



**యలమంచిలి, (విశాఖ సమాచారమ్):** పట్టణ మున్సిపాలిటీ పరిధి 19వ వార్డులో బుధవారం ఉదయం మున్సిపల్ చైర్ పర్సన్ పిల్లా రమాకుమారి విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా ఆ వార్డులో వీధులను మున్సిపల్ కమిషనర్ కె.కొండలరావు, వార్డు కౌన్సిలర్ పిట్టా సత్తిబాబులతో కలిసి సందర్శించి అక్కడ నెలకొన్న పారిశుధ్య సమస్యలను పరిశీలించారు. ఈ సందర్భంగా అనంతరం ఆమె అక్కడున్న అధికారులతో మాట్లాడుతూ కాలనీ పరిసర ప్రాంతాల్లో ఉన్న డ్రైనేజీలలో పూడుకుపోయిన సిల్టు తొలగించే పనులను చేపట్టి, దోమల లార్వా ఉత్పత్తిని నియంత్రించేందుకు ఆయిల్ బాల్స్ ను వేయాలని సూచించారు.అదే విధంగా రోడ్డుకిరువైపులా గల మట్టి దిబ్బలను,తుప్పలను తొలగించాలని ఆదేశించారు. రోడ్లను పరిశుభ్రంగా ఉంచాలన్నారు.ఎర్రవరం వార్డు ప్రారంభంలో గల అండర్ గ్రౌండ్ బ్రిడ్జ్ వద్ద గల కాలువలో తక్షణమే సిల్టు తొలగించాలని అధికారులకు ఆదేశించారు.ఈ కార్యక్రమంలో టిపిఓ శ్రీలక్ష్మి,శానిటరీ ఇన్స్పెక్టర్ పల్లా శ్రీనివాసరావు,మున్సిపల్ ఆర్ ఐ గోవింద్,కో-అప్షన్ సభ్యులు దూది నర్సింహమూర్తి, సిబ్బంది,సచివాలయ కార్యదర్శులు,వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.


DR.CHAITHANYA MURTHY K
MBBS(ANDHRA MEDICAL COLLEGE/KGH)
POST GRADUATE
FELLOWSHIP IN DIABETES
(CMC VELLORE)
SCOPE CERTIFIED (OBESITY)
PG CLINICAL ENDOCRINOLOGY(ESE)



"Completum aditus diabete cura"
DR.CHAITHANYA'S
MULTISPECIALITY CLINIC | DIABETES

"COMPLETE ACCESS TO DIABETES CARE WITH A HOLISTIC APPROACH"

Doctor Consultation
Diet Counselling
Diagnostic Services
Pharmacy
Latest treatment protocols
Multi-Disciplinary Approach

CLINIC TIMINGS
7 AM - 1 PM
AND
5 PM - 9 PM

08914859994
6309259994
FOR APPOINTMENTS

OPEN TO SERVE YOU

SPECIALISED IN

TYPE 1 DIABETES
PANCREATIC DIABETES
GESTATIONAL DIABETES
MODY(GENETIC FORM OF DIABETES)
DIABETIC FOOT ULCER
YOUNG ONSET DIABETES
REMISSION OF DIABETES

CONSULTATION TIMINGS
8 AM - 12 PM
AND
5 PM - 9 PM

# 13 గంటల సుదీర్ఘ ప్రయాణం

## ఉండవల్లి నివాసానికి చేరుకున్న చంద్ర బాబు



**అమరావతి, (విశాఖ సమాచారమ్):** టీడీపీ అధినేత చంద్రబాబు ఉండవల్లి లోని తన నివాసానికి చేరుకున్నారు. మంగళవారం సాయంత్రం 4.40 గంటలకు రాజమహేంద్రవరంలో బయలుదేరిన చంద్రబాబు బుధవారం ఉదయం 5 గంటలు దాటాక ఉండవల్లి చేరుకున్నారు. నివాసానికి చేరుకోగానే చంద్రబాబుకు సతీమణి నారా భువనేశ్వరి హారతిచ్చి స్వాగతం పలికారు. అనంతరం ఆమె దిష్టి తీశారు. మహిళలు పెద్ద సంఖ్యలో చేరుకుని గుమ్మడికాయలు కొట్టారు. .స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో చంద్రబాబుకు ఏపీ హైకోర్టు మధ్యంతర బెయిల్ మంజూరు చేయడంతో ఆయన రాజమహేంద్రవరం కేంద్ర కారాగారం నుంచి నిన్న సాయంత్రం రోడ్డుమార్గాన బయలుదేరారు. అడుగడుగునా తెదేపా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, రాజధాని రైతులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. మహిళలు దారి పొడవునా హారతులు పట్టి తమ అభిమాన నేతను చూసి భావోద్వేగానికి గురయ్యారు. సుమారు 13 గంటలపాటు చంద్రబాబు ప్రయాణం చేశారు. కరకట్ట నుంచి చంద్రబాబు నివాసం వరకు రైతులు పూలబాట పరిచారు

# దివంగత సుంకరి ఆళ్వార్ దాస్ జీ గురించి రెండు మాటలు

### కేవీ శర్మ, సీనియర్ జర్నలిస్టు



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** దివంగత సుంకరి ఆళ్వార్ దాస్ విశాఖపట్నంలోని సంపన్న కుటుంబంలో 1930 అక్టోబర్ 31న జన్మించారు. ఈయన తల్లి పేరు శ్రీమతి అల్వేలు మగత్తయిరు తండ్రి పేరు శ్రీ శ్రీనివాసరావు నాయుడు. స్వర్గీయ ఆళ్వార్ దాస్ మంచి బాలుడిగా నిరూపించుకున్నాడు.అతని ప్రాథమిక విద్య నర్సీపట్నం, శ్రీకాకుళం, ఇచ్ఛాపురం, పార్వతీపురం మరియు అనకాపల్లిలో పూర్తయింది. విశాఖపట్నం నుండి ఇంటర్మీడియట్ మరియు ఆంధ్ర విశ్వవిద్యాలయం నుండి ఆర్థికశాస్త్రంలో పోస్ట్ గ్రాడ్యుయేట్ డిగ్రీని పూర్తి చేసారు మరియు తరువాత ఢిల్లీ విశ్వ విద్యాలయం నుండి LL.B పట్టా పొందారు. చిన్న వయసు లోనే ప్రజా వ్యవహారాలపై ఆసక్తి కనబరిచారు! విద్యార్థి దశలోనే కాంగ్రెస్ పార్టీ తరపున విద్యార్థి ఉద్యమంలో పాల్గొన్న ఆయన క్విట్ ఇండియా ఉద్యమంలో కూడా పాల్గొన్నారు.

స్వాతంత్ర్యానంతరం 50వ దశకం ప్రారంభంలో ఆంధ్ర రాష్ట్రం కోసం పోరాటంలో ఉన్నాడు మరియు విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ ఉద్యమంలో క్రియాశీల పాత్ర పోషించాడు! రెండుసార్లు జీవీఎంసీ కౌన్సిలర్‌గా, రెండుసార్లు ఉపాధ్యక్షుడిగా.. 1978లో కాంగ్రెస్ పార్టీ నుంచి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. ఆ తర్వాత మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, అర్బన్ డెవలప్‌మెంట్, ఎడ్యుకేషన్ శాఖల మంత్రిగా పదోన్నతి పొందారు. ఆయన హయాంలో ఆంధ్రప్రదేశ్‌లో విద్యారంగాన్ని బలోపేతం చేసి అనేక పథకాలు అమలు చేశారు.

అతను వ్యక్తిగతంగా మూడు విద్యా కమిటీలను ఏర్పాటు చేశాడు.

శ్రీ వేంకటేశ్వర విద్యాపీఠం, శ్రీ శ్రీనివాస్ విద్యాపీఠం, శ్రీ బాలాజీ విద్యాపీఠం ఇది కాకుండా, అతను ఇంటర్నేషనల్ వర్కర్స్ క్లబ్‌ను ప్రారంభించాడు, దీని సభ్యత్వం నేడు 250,000 కంటే ఎక్కువ.

# కరువు కోరల్లో చిక్కుకున్న అనకాపల్లి జిల్లా రైతులకు తీవ్రంగా ద్రోహం చేసిన రాష్ట్ర ప్రభుత్వం

## ఉరితాళ్లతో రైతులు నిరసన



**నక్కపల్లి. (విశాఖ సమాచారమ్):** పాయకరావుపేట నియోజకవర్గం నక్కపల్లి మండలం లో రాష్ట్ర ప్రభుత్వం నిన్న ప్రకటించిన కరువు మండలాల్లో అనకాపల్లి జిల్లా లో ఒక మండలం కూడా లేదు రాష్ట్రంలో 7 జిల్లాలో 103 మండలాలను కరువు మండలాలుగా ప్రకటించారు దీనిలో అనకాపల్లి జిల్లా కి చెందిన ఒక మండలం కూడా లేదు అనకాపల్లి జిల్లా లో గల 24 మండలాల్లో 18 మండలాల్లో తీవ్రంగా కరువు ఉంది, సాధారణ వర్షపాతం కంటే తక్కువగా వర్షం పడింది, వేయాల్సిన పంటలు కంటే అత్యంత తక్కువగా పంటలు వేసారు అవీ కూడా ఎండిపోతున్నాయి కరువు కోరల్లో చిక్కుకున్న రైతులను ఆదుకోవడానికి, కరువు మండలాలుగా ప్రకటించే విధంగా ప్రభుత్వాన్ని ఒప్పించడంలో కానీ, ఒత్తిడి తేవడం లో కానీ అధికార పార్టీ నాయకులు ఘోరం వైఫల్యం చెందారని జిల్లాలో గల 7 గురు అధికార పార్టీ ఎమ్మెల్యే లే ఇందులో ఇద్దరు మంత్రులు ఉన్నా రైతులను ఆదుకోవడానికి శ్రద్ధ చూపకపోవడం చాలా అన్యాయంమని లక్షలు రూపా యలు అప్పు లు చేసి పెట్టుబడులు పెట్టిన పంటలు కళ్ళెదుటే ఎండిపోతుం టే వాటిని కాపాడుకోవడానికి అవకాశం లేక, కాపాడుకోలేక తీవ్రంగా ఆవేదన చెందుతున్నారు, చేయడానికి పనులు లేక కూలీలు పస్తులతో జీవిస్తున్నారని తెలిపారు, నక్కపల్లి లాంటి మండలాల్లో పశువుల కు పసుగ్రాసం కానీ తాగడానికి నీరు లేక తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారు ఇటువంటి పరిస్థితు అదికార పార్టీ నాయకులకు కనబడకపోవడం అత్యంత దారుణమన్నారు.జిల్లాలో గల కరువు పరిస్థితులు దృష్టిలో పెట్టుకుని అనకాపల్లి జిల్లా ను, నక్కపల్లి మండలాన్ని కరువు గా ప్రకటించి రైతులను, కూలీలను ఆదుకోవాలని కోరుతూ ఈరోజు నక్కపల్లి మండలంలో మలబానివానిపాలెంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయానికి వ్యతిరేకంగా రైతులు ఉరితాళ్ళతో నిరసన తెలిపారు. ఈకార్య క్రమంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం అనకాపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.అప్పలరాజు, ప్రజా నాట్యమండలి జిల్లా అధ్యక్షులు ఎం. రాజేష్, రైతులు ఎం.సత్తిబాబు, ఎం. అప్పారావు, కె.ప్రసాద్, ఎం.చిన్నారావు, ఎం.యతి మాని, ఎం.శ్రీను వాస్ తదితరులు పాల్గొన్నారు.

# హిమ హ్యూమానిటేరియన్ అసోషియేషన్ నూతన అధ్యక్షులుగా డాక్టర్ శరగడం సురేష్



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** విశాఖ నగరంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించే మానవతా సంఘం హిమ హ్యూమానిటేరియన్ అసోషియేషన్ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. వాగ్దేవి ఇన్ఫ్రా ప్రైవేట్ లిమిటెడ్ అధినేత డాక్టర్ శరగడం సురేష్, హిమ హ్యూమానిటేరియన్ అసోషియేషన్, నూతన అధ్యక్షులుగా ఎన్నికయ్యారు.

అసోసియేషన్ ప్రధాన సలహాదారుగా ఆర్థోవైద్యవిభాగం డాక్టర్ ఎం. వి.లక్ష్మణ్ కుమార్, చైర్మన్ గా బి.ఎన్.మూర్తి, గౌరవ అధ్యక్షులుగా ఉత్తరాంధ్ర బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు నరవ రాంబాబు, ఒరిస్సా స్టీవ్ డోర్స్ కంపెనీ వైస్ ప్రెసిడెంట్ జె.కె.నాయక్, అసోసియేషన్

అధ్యక్షులుగా డాక్టర్ శరగడం సురేష్ , ఉపాధ్యక్షులుగా డాక్టర్ బి.ఎ. ఎన్. నంద, ఎన్. రవి వెంకట, బి. కామేష్ ప్రశాంత్, సంయుక్త కార్యదర్శిగా కాళ్ల సురేష్ , జి.వెంకట హరి, లక్ష్మణ్ సింగ్, కె.వి.వెంకటేశ్వరరావు, కోశాధికారిగా కె.వై. శ్రీనివాస్ ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా కె.వెంకటరమణ(గిరి), కె.సూర్యనారాయణ, ఎం.శ్యామ్, యు.సుందర్రావు ఎన్నికయ్యారని హిమ అసోసియేషన్ ఫౌండర్, జనరల్ సెక్రెటరీ టి.వి.డి.దాస్ ఒక ప్రకటనలో తెలిపారు.

ఈ నూతన కార్యవర్గం రెండేళ్లపాటు పనిచేస్తుందని తెలిపారు.గత 31 సంవత్సరాల నుంచి ప్రభుత్వ సహకారం లేకుండానే సంస్థ సభ్యుల సహకారంతోనే పట్టణ, గ్రామీణ, ఏజెన్సీ ప్రాంతాలలో పలు సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.

# జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగా ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవం



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** జిల్లా పోలీస్ కార్యాలయం ఆవరణలో ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవం ఘనంగా జరిగింది. జిల్లా ఎస్పీ కేవీ మురళీకృష్ణ అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు చిత్రపటం కు పూలమాల వేసినివాళులర్పించారు.

ఈ సందర్భంగా జిల్లాఎస్పీ మాట్లాడుతూ నవంబర్ 1వ తేదిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏర్పడినట్లు, దేశంలో తొలి భాషా ప్రయుక్త రాష్ట్రంగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ గుర్తింపు పొందిందని, భాష ప్రాతిపదికన రాష్ట్రాలు ఏర్పాటు చేయాలన్న అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు యొక్క త్యాగ ఫలితమే ఈరోజున ఆంధ్రప్రదేశ్ అవతరణ దినోత్సవంగా జరుపుకుంటున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ (పరిపాలన) బి.విజయభాస్కర్, ఏ.ఆర్ డిఎస్పీ పి.నాగేశ్వరరావు, ఏ.ఓ బి.శారద, ఇన్స్పెక్టర్లు చంద్రశేఖర్, అప్పలనాయుడు, పైడపు నాయుడు, సతీష్, వెంకట్రావు, ఎస్సైలు రఘువర్మ, లక్ష్మీనారాయణ, ఆదినారాయణ, ఢిల్లేశ్వర రావు మరియు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# కొన్ని దశాబ్దాలుగా చేయలేని పనులు.. గత 9 ఏళ్లలో చేశాం: ప్రధాని మోదీ



**ఢిల్లీ:** కొన్ని దశాబ్దాలుగా చేయలేని ఎన్నో పనులను భారత్ - బంగ్లాదేశ్‌లు గత 9 ఏళ్లలో చేశాయని ప్రధాని మోదీ అన్నారు. ఇరు దేశాల మధ్య సహకారం కొత్త శిఖరాలకు చేరుకుందని తెలిపారు. భారత్ సహకారంతో బంగ్లాదేశ్‌లో చేపట్టిన పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రధాని మోదీ బుధవారం బంగ్లాదేశ్ ప్రధాని షేక్ హసీనాతో కలిసి వర్చువల్‌గా ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రధాని మాట్లాడుతూ.. "భారత్ - బంగ్లాదేశ్‌ల మధ్య సహకారం విజయవంతమైంది. కొన్ని దశాబ్దాలుగా చేయలేని ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలను గత 9 ఏళ్లలో ఇరు దేశాలు కలిసి చేశాయి. ఇది ఎంతో సంతోషించదగిన విషయం" అని ప్రధాని అన్నారు.

భారత్ సహకారంతో బంగ్లాదేశ్ పూర్తి చేసిన అభివృద్ధి కార్యక్రమాల్లో అఖౌరా - అగర్తలా క్రాస్ బోర్డర్ రైలు లింక్, ఖుల్నా - మొంగ్లా పోర్ట్ రైలు లైన్, మైత్రి సూపర్ థర్మల్ పవర్ ప్రాజెక్ట్‌లు ఉన్నాయి. అఖౌరా - అగర్తలా క్రాస్ బోర్డర్ రైలు లింక్ ప్రాజెక్ట్ పొడవు 12.24 కి.మీ. భారత్‌లో 6.78 కి.మీ, బంగ్లాదేశ్‌లో 5.46 కి.మీ మేర దీని నిర్మాణం జరిగింది. భారత ప్రభుత్వం ఈ ప్రాజెక్ట్ కోసం రూ. 392.52 కోట్లు ఖర్చు చేసింది.

ఖుల్నా - మొంగ్లా పోర్ట్ రైలు లైన్ ప్రాజెక్ట్ వ్యయం 388.92 మిలియన్ డాలర్లు . ఈ ప్రాజెక్ట్ ద్వారా ఖుల్నా రైల్వే నెట్‌వర్క్‌ను బంగ్లాదేశ్‌లో రెండో అతిపెద్ద ఓడరేవు మొంగ్లా వరకు పొడిగించారు. దీని పొడవు 65 కి.మీ. ఇక మైత్రి సూపర్ థర్మల్ పవర్ ప్రాజెక్ట్ ద్వారా బంగ్లాదేశ్‌లోని ఖుల్నా డివిజన్‌లో ఉన్న రామ్‌పాల్ వద్ద 1320 మెగావాట్ల సామర్థ్యం కలిగిన పవర్‌ప్లాంట్‌ను నిర్మించారు. ఈ ప్రాజెక్ట్‌ను బంగ్లాదేశ్-ఇండియా ఫ్రెండ్‌షిప్ పవర్ కంపెనీ లిమిటెడ్ చేపట్టింది.

# చంద్రబాబు పాలన కోసం ప్రజలు ఎదురుచూస్తున్నారు




**అనకాపల్లి(అరకు), (విశాఖ సమాచారమ్):** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు రాజమండ్రి సెంట్రల్ జైలు లో స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ కేసులో ఉన్న సందర్భంలో హైకోర్టు మధ్యంతర బెయిల్ మంజూరు చేయడంతో మంగళవారం బాబు విడుదలైన సందర్భంగా అరకులో తెలుగుదేశం పార్టీ శ్రేణులు సంబరాలు జరుపుకున్నాయి. అనకాపల్లి 82వ వార్డ్ ఇంచార్జ్, జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యదర్శి పోలారపు త్రినాధ వ్యాపార నిమిత్తం అరకు వెళ్లిన సందర్భంలో తెలుగుదేశం పార్టీ శ్రేణులతో నారా చంద్రబాబునాయుడు కు సంఘీభావం తెలుపుతూ సైకో పోవాలి సైకిల్ రావాలి అంటూ నినాదిస్తూ గళం కలిపారు. ఈ సందర్భంగా గిరిజనులు దింసా నృత్యం చేస్తూ తెలుగుదేశం శ్రేణులకు ఉత్తేజాన్ని ఇచ్చారు ఈ సందర్భంగా పోలారపు త్రినాధ మాట్లాడుతూ జిల్లాలో పార్టీలకతీతంగా చంద్రబాబు క్షేమంగా ఉండాలని జైలు నుండి సురక్షితంగా బయటకు రావాలని కోరుకుంటూ ఆందోళనలు పూజలు చేశారని వారందరికీ కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. చంద్రబాబు బెయిల్ పై బయటికి రావడం ఎంతో ఆనంద సమయమని చంద్రబాబు సారధ్యంలో రాష్ట్రం పురోగతి చెందుతుందని రాబోయే ఎన్నికల్లో కాబోయే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడేనని , ముఖ్యమంత్రి పీఠంపై చంద్రబాబును చూడాలని ప్రజలు ఎదురుచూస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో అరకు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# టీడీపి సీనియర్ నాయకులు కింజరాపు ఎర్రన్నాయుడు వర్ధంతి (నవంబర్ 2)



కింజరాపు ఎర్రన్నాయుడు 11వ(1996-98), 12వ(1998-99), 13వ(1999-2004), 14 వ (2004-09)వ లోక్ సభకు శ్రీకాకుళం స్థానం నుండి ఎన్నికైనారు. ఈయన తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యునిగా , కేంద్ర మాజీ మంత్రిగా పనిచేసారు .కోటబొమ్మాళి మండలంలోని నిమ్మాడ ఈయన స్వగ్రామం. 23 ఫిబ్రవరి 1957 న వీరు జన్మించారు. తల్లిదండ్రులు దాలి నాయుడు, కళావతమ్మల ఏడు గురు సంతానంలో ఇతను పెద్ద కొడుకు.

ఉన్నత పాఠశాల విద్యాభ్యాసం గారలో సాగించి, టెక్కలిలోని ప్రభుత్వ కళాశాలలో ఇంటర్మీడియట్ చదివి, డిగ్రీ విశాఖపట్టణంలోని డాక్టర్ వి.ఎస్.కృష్ణ కళాశాలలో పూర్తిచేశాడు. ఎల్.ఎల్.బి. ఆంధ్ర విశ్వవిద్యాలయం న్యాయ కళాశాల నుండి మొదటి తరగతిలో ఉత్తీర్ణులయ్యాడు.

ఎన్.టి.రామారావు స్థాపించిన తెలుగు దేశం పార్టీలో చేరి 1982లో హరిశ్చంద్రపురం నియోజక వర్గం నుండి శాసన సభ్యునిగా ఎన్నికయ్యాడు. 1967లో స్వతంత్ర పార్టీ అభ్యర్థిగా హరిశ్చంద్రపురం నుండి ఎన్నికైన కింజరాపు కృష్ణమూర్తి ఇతడి చిన్నాన్న. అయన యోజకవర్గం నుండి నాలుగు సార్లు (1996, 1998, 1999, 2004) లోక్ సభ సభ్యునిగా భారత పార్లమెంటుకు ఎన్నికయ్యాడు.

ఇతడి భార్య విజయకుమారి. వీరికి ఇద్దరు పిల్లలు. ఒక అమ్మాయి. ఒక అబ్బాయి. సమాజ సేవ ప్రథమ ఉద్దేశంగా వీరు 'భవానీ చారిటబుల్ ట్రస్ట్' ప్రారంభించారు. ఆయన కుమారుడు కింజరాపు రామ్మోహన నాయుడు 2014 లోక్ సభ ఎన్నికలలో శ్రీకాకుళం లోకసభ స్థానం నుండి గెలుపొందారు.

నవంబర్ 2, 2012 న ఒక వివాహానికి హాజరై తిరిగి శ్రీకాకుళం వెళ్తుండగా ఈయన ప్రయాణిస్తున్న వాహనం శ్రీకాకుళం జిల్లా రణస్థలం మండలం దండానపేట కూడలి వద్ద రహదారికి అడ్డంగా ఉన్న ట్యాంకర్ కి ఢీకొని అపస్మారక స్థితిలోకి వెళ్లారు. ఉదయం 3:30 నిముషాలకి వైద్యులు మరణాన్ని ధ్రువీకరించారు . వీరి మరణాంతరం వీరి కుమారుడు కింజరాపు రామ్ మోహన్ నాయుడు ఎం పి గా ఎన్నికైనారు. ప్రస్తుత ఆంధ్రప్రదేశ్ శాసన సభలో వీరి కుమార్తె ఆదిరెడ్డి భవాని సభ్యురాలు.

**డా. జొన్నకూటి ప్రమోద్ కుమార్**
**9490833108.**

# సోషల్ ఆడిట్ పై సమావేశం



**రావికమతం, (విశాఖ సమాచారమ్):** మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం సామాజిక తనిఖీ బృందం తో సమావేశం ఎన్ ఆర్ జి యస్ కార్యాలయంలో బుధవారం జరిగింది. కార్యక్రమానికి హాజరైన ఎంపీడీవో వెంకన్న బాబు మాట్లాడుతూ 2022-23 ఆర్థిక సంవత్సరంలో జరిగిన పనులకు ఈ రోజు నుంచి ఎంజిఎన్ఆర్ఇజిఎస్ ఆడిట్ ప్రారంభం అవుతుందని వీటికి సంబంధించి ఆడిట్ బృందాలు గ్రామాల్లో పర్యటిస్తారని వారికి స్థానిక అధికారులు క్షేత్రస్థాయి అసిస్టెంట్లు సహకరించాలని ఆడిట్ పారదర్శకంగా జరగాలని సూచించారు.అనంతరం మాట్లాడిన ఎస్ఆర్పి పి రామారావు మాట్లాడుతూ పంచాయితీ పరిధిలో ఉండేటువంటి ఫీల్డ్ అసిస్టెంట్లు ఇతర అధికారులు అందుబాటులో ఉండాలని కార్యాలయానికి ముందుగానే సంబంధించినటువంటి రికార్డులను అందజేస్తే సకాలంలో ఆడిట్ కార్యక్రమాలు పూర్తవుతాయన్నారు ఈ కార్యక్రమం ఈనెల 14వ తేదీ వరకు జరగనున్నదని దీనికి సంబంధించిన రికార్డులన్నీ కూడా తప్పకుండా అన్ని అందజేయాలని తెలిపారు ఈ కార్యక్రమంలో డిఆర్పి లు పి ప్రసాద్ ఎస్వీ రావు శ్యామ్ శివ మధు సూధనరావు ప్రసాద్ అప్పలరాజు జె ఇ సుమతి ఇసి కామేశ్వరరావు ఏపీవో వెంకట కాశీ టి యం శ్రీను, ఫీల్డ్ అసిస్టెంట్ లు కుమారి గణేష్ శ్రీను తదితరులు హాజరయ్యారు.

# అక్రమ ఇసుక మైనింగ్‌లో తాడేపల్లి

**అమరావతి, (విశాఖ సమాచారమ్):** అక్రమ ఇసుక మైనింగ్ ద్వారా గడిచిన 16 నెలల్లో తాడేపల్లి ప్యాలెస్‌కు రూ.2వేల కోట్లు చేరాయని భాజపా రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి ఆరోపించారు. గతంలో ట్రాక్టర్ ఇసుక ధర వెయ్యి రూపాయలుంటే, ఇప్పుడది రూ.6వేలకు చేరుకుందని తెలిపారు. దీనివల్ల నిర్మాణ రంగం కుదేలై, 35 లక్షల మంది కార్మికుల ఉపాధిపై ప్రభావం చూపుతోందన్నారు. విజయవాడ లోని పార్టీ రాష్ట్ర కార్యాలయంలో మంగళవారం ఆమె విలేకర్ల తో మాట్లాడారు. ఈ దందాను హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లో ఉండే సుధాకర్ అనే వ్యక్తి పర్యవేక్షిస్తున్నట్లు, ఓ ఐఏఎస్ అధికారి కూడా సహకరిస్తున్నట్లు సమాచారం ఉందని వెల్లడించారు.

**లీజు ముగిసినా.. వసూళ్లు యథాతథం**

'ఈ ఏడాది జులైలోనే జేపీ వెంచర్స్ లీజు ముగిసినా.. నేటికీ నెలకు రూ.188 కోట్లు వసూలుచేస్తున్నారు. దేనికీ లెక్కాపత్రం లేదు. ఇసుక మైనింగ్‌కు కలెక్టర్, మైనింగ్ ఏడీ అనుమతులు ఇవ్వాలి. కానీ... ఇక్కడ జేపీ పవర్ వెంచర్స్ ఒక గుమస్తా లాంటి వ్యక్తిని పెట్టి, వారి లెటర్ హెడ్‌నే ఒక బిల్లులాగా తయారుచేసి, అందులో ఆ గుమస్తా సంతకంతో పర్మిట్లు జారీచేస్తున్నారు.'గత ప్రభుత్వంలో ఇసుక సరఫరాలో డ్వాక్రా మహిళలను భాగస్వాములను చేశారు.తర్వాత ఉచిత ఇసుక విధానం అమల్లోకి తెచ్చారు. వైకాపా అధికారంలోకి వచ్చాక 2021 మే 3న కొత్త ఇసుక విధానాన్ని ప్రకటించింది. ఎవరూ పోటీకి రాకుండా చేసి, జేపీ పవర్ వెంచర్స్‌కు ఇసుక మైనింగ్ బాధ్యతలు అప్పగించింది. సబ్‌లీజు పొందిన 'టర్న్‌కీ ఎంటర్‌ప్రైజెస్ లిమిటెడ్' అనే సంస్థ అధిపతి శేఖర్‌రెడ్డి. జేపీ సంస్థ నెలకు రూ.63 కోట్ల చొప్పున ఏడాదిలో ప్రభుత్వానికి రూ.760 కోట్లు చెల్లించాలి. ఈ ఒప్పందం ఈ ఏడాది మే 2వ తేదీతో ముగిసింది. మూడు జోన్లలో నెలవారీగా ఇసుక విక్రయాలను వైకాపా ప్రజాప్రతినిధులు, సీఎం సన్నిహితులకు అనధికారికంగా అప్పగించారు. ప్రతినెలా రూ.188 కోట్లు తాడేపల్లి ప్యాలెస్‌కు పంపుతున్నారు. గడిచిన 16 నెలల్లో రూ.2,000 కోట్లు తాడేపల్లి ప్యాలెస్‌కు వెళ్లాయి. ప్రభుత్వానికి రాయల్టీ కింద నెలకు రూ.63 కోట్లే చేరుతున్నాయి' అని ఆరోపించారు.

**వైకాపా ప్రభుత్వంలో అప్పులు, అవినీతి**

ప్రభుత్వ ప్రతి పథకంలో అవినీతి జరుగుతోందని, రాష్ట్రాన్ని అప్పుల్లోకి నెట్టివేస్తున్నారని దగ్గుబాటి పురందేశ్వరి ఆరోపించారు. పార్టీ సంస్థాగత బలోపేతంతో పాటు కేంద్ర ప్రభుత్వ పథకాలపై ప్రచారం చేసేందుకు భాజపా చేపట్టిన జిల్లాల యాత్రను మంగళవారం ఆమె తిరుపతిలో ప్రారంభించారు. తొలిరోజు జాతీయ రహదారి పనులను పరిశీలించారు. బుధవారం తిరుపతి రైల్వేస్టేషన్ ఆధునికీకరణను పరిశీలించిన తర్వాత పార్టీ శ్రేణులతో భేటీ కానున్నారు.


**ఈస్ట్ కోస్ట్ రైల్వే**

(1) టెండరు ప్రకటన నెం. VSKP-ELG-TL-AC-23-24-03, తేది: 27.10.2023

పని పేరు: కోచింగ్ మెయింటెనెన్స్ డిపోలు (విశాఖపట్నం) వద్ద 36 నెలలు కొరకు పవర్ కార్స్ నందు అమర్చిన కుమ్మిన్స్ తయారీ యొక్క DA సెట్స్ I.E. B-చెక్, C-చెక్ & D2 చెక్ యొక్క వార్షిక నిర్వహణ కాంట్రాక్టు.

టెండరు విలువ: ₹ 43,13,637.88. బిడ్ సెక్యూరిటీ: ₹ 86,300/-.

(2) టెండరు ప్రకటన నెం. VSKP-ELG-TL-AC-23-24-04, తేది: 27.10.2023

పని పేరు: కోచింగ్ మెయింటెనెన్స్ డిపోలు (విశాఖపట్నం) వద్ద 36 నెలలు కొరకు పవర్ కార్స్ నందు అమర్చిన అమర్చిన కోయల్ (KOEL) తయారీ యొక్క DA సెట్స్ I.E. B-చెక్, C-చెక్ & D2 చెక్ యొక్క వార్షిక నిర్వహణ కాంట్రాక్టు.

టెండరు విలువ: ₹ 33,14,573.87. బిడ్ సెక్యూరిటీ: ₹ 66,300/-.

టెండరు డాక్యుమెంట్ ఖరీదు: (ప్రతి టెండరు కొరకు) ₹ 3,540/-. పూర్తి చేయు కాలం: 3 సంవత్సరాలు (రెండు టెండర్లకు)

టెండరు ముగింపు తేదీ & సమయం: (రెండు టెండర్లకు) 23.11.2023న 1330 గంటలు.

టెండరు తెరచు తేదీ మరియు సమయం: (రెండు టెండర్లకు) 23.11.2023న 1600 గంటలు.

టెండరు డాక్యుమెంట్లు & పూర్తి వివరాలు లభించు వెబ్‌సైట్ http://www.ireps.gov.in

జారీ చేయబడిన ఏదైనా సవరణ కొరకు టెండరు దారులు వెబ్ సైట్‌ను గమనించవలెను.

సీనియర్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీరు (G), వాల్తేరు

PR-723/O/23-24


# నవంబరు 30 సాయంత్రం వరకూ ఎగ్జిట్ పోల్స్‌పై నిషేధం.. ఈసీ కీలక ఉత్తర్వులు

**ఢిల్లీ, (విశాఖ సమాచారమ్):** తెలంగాణ, మధ్యప్రదేశ్, రాజస్థాన్ సహా ఐదు రాష్ట్రాల శాసనసభ ఎన్నికల ప్రక్రియ కొనసాగుతోంది. నవంబర్ 7 నుంచి నవంబర్ 30 వరకు పలు దఫాల్లో ఆయా రాష్ట్రాల్లో ఎన్నికల పోలింగ్ జరగనుంది. దీంతో ఎన్నికల కోడ్ అమల్లో ఉన్న రాష్ట్రాల్లో ఎగ్జిట్ పోల్స్‌పై నిషేధం విధిస్తూ కేంద్ర ఎన్నికల సంఘం ఉత్తర్వులు వెలువరించింది. నవంబర్ 7 ఉదయం 7 గంటల నుంచి నవంబర్ 30 సాయంత్రం 6.30 గంటల వరకు ఈ నిషేధం అమల్లో ఉంటుందని స్పష్టం చేసింది. ఎన్నికల నియమావళి అమల్లో ఉన్న సమయంలో ఎగ్జిట్ పోల్స్ నిర్వహించడం, ప్రచారం చేయడం, ఫలితాలను వెల్లడించడం వంటివి చేయరాదని ఈసీ పునరుద్ఘాటించింది. ఒకవేళ, ఈ నిబంధనలను ఎవరైనా ఉల్లంఘిస్తే చట్టప్రకారం రెండేళ్ల వరకు జైలు శిక్ష లేదా జరిమానా లేదా రెండూ విధించే అవకాశం ఉంటుందని హెచ్చరించింది. కాగా, ఒక్క ఛత్తీస్‌గఢ్ మినహా మిగతా నాలుగు రాష్ట్రాల్లోనూ ఒకే విడతలో పోలింగ్ నిర్వహించనున్నారు. ఛత్తీస్‌గఢ్‌లో నవంబర్ 7న తొలిదశ, నవంబర్ 17న రెండో దశ పోలింగ్ జరుగుతుంది.

మిజోరంలో నవంబర్ 7, మధ్యప్రదేశ్‌లో నవంబర్ 17, రాజస్థాన్‌లో నవంబర్ 25, తెలంగాణలో నవంబర్ 30న పోలింగ్ ముగియనుంది. అదే రోజు సాయంత్రం 6.30 గంటల తర్వాత ఎగ్జిట్ పోల్స్ విడుదల కానున్నాయి. ఇక, ఐదు రాష్ట్రాల్లో డిసెంబరు 3న ఓట్లను లెక్కించి, ఫలితాలను వెలువరిస్తారు. రాజస్థాన్, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్‌లో కాంగ్రెస్, బీజేపీల మధ్య ప్రధాన పోటీ ఉండగా.. తెలంగాణలో మాత్రం త్రిముఖ పోరు నెలకుంది. ఇక్కడ అధికార బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీలు పోటీ పడుతున్నాయి.

# యాపిల్ ఫోన్ల హ్యాకింగ్?

**ఢిల్లీ, (విశాఖ సమాచారమ్):** తమ యాపిల్ ఫోన్లను హ్యాక్ చేసేందుకు ప్రభుత్వ ప్రాయోజిత వ్యక్తుల ద్వారా ప్రయత్నం జరిగినట్లు అప్రమత్తత సందేశాలు వచ్చాయంటూ విపక్ష ఎంపీలు చేసిన ఆరోపణలు దేశంలో కలకలం రేకెత్తించాయి. సుదూర ప్రాంతాల నుంచి ఫోన్లలో చొరబడి, సమాచారాన్ని తస్కరించే ప్రయత్నం జరుగుతోందని ఈ హెచ్చరికల్లో ఉన్నట్లు మహువా మొయిత్రా (తృణమూల్), ప్రియాంక చతుర్వేది (శివసేన-యూబీటీ), శశిథరూర్ (కాంగ్రెస్), రాఘవ్ చడ్డా (ఆప్), అసదుద్దీన్ ఒవైసీ (ఏఐఎంఐఎం) వంటి పలువురు ఎంపీలు ఆందోళన వ్యక్తంచేశారు. సందేశాల స్క్రీన్‌షాట్లను సామాజిక మాధ్యమాల్లో పంచుకున్నారు. హోదా, లేదా తమ చర్యల వల్ల హ్యాకర్లు వ్యక్తిగతంగా వారిని ఎంపిక చేసుకున్నట్లు ఈ సందేశాల్లో ఉంది. హ్యాకింగ్ జరిగితే డేటా, కెమెరా, మైక్రోఫోన్ సహా అంతా ఎక్కడో దూరాన ఉన్నవారి చేతికి చిక్కుతుందని తెలిపింది. ఇది తప్పుడు హెచ్చరిక కూడా కావొచ్చని చెబుతూనే ఈ హెచ్చరికను సీరియస్‌గా తీసుకోవాలని యాపిల్ తెలిపినట్లు శశిథరూర్ 'ఎక్స్'లో వెల్లడించారు. ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేకు కూడా ఇలాంటిది వచ్చినట్లు తెలుస్తోంది. సీపీఎం ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి, సమాజ్‌వాదీ పార్టీ అధ్యక్షుడు అఖిలేశ్ యాదవ్‌లకూ ఇదే సందేశం వచ్చింది. పారిశ్రామికవేత్త గౌతం అదానీకి ప్రభుత్వం అనుచితంగా కల్పిస్తున్న లబ్ధి గురించి ప్రశ్నిస్తున్నందుకే కేంద్ర సర్కారు ఉద్దేశపూర్వకంగా విపక్ష నేతల ఫోన్లలోకి చొరబడే ప్రయత్నం చేస్తోందని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ మండిపడ్డారు.

**సీరియస్‌గా తీసుకుంటున్నాం: వైష్ణవ్**

గోప్యత, డేటాను కాపాడడాన్ని ప్రభుత్వం సీరియస్‌గా తీసుకుంటుందని కేంద్ర ఐటీ శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ స్పష్టంచేశారు. హ్యాకింగ్ జరిగినట్లు వ్యక్తమైన అనుమానాలపై నిగ్గు తేల్చేందుకు 'కంప్యూటర్ అత్యవసర స్పందన బృందం' (సీఈఆర్‌టీ) ద్వారా సమగ్ర సాంకేతిక విచారణ జరుపుతామని ప్రకటించారు. యాపిల్ ఇలాంటి సందేశాలను 150 దేశాలకు ఇచ్చిందని చెప్పారు. వినియోగదారుల అనుమతి లేనిదే ఏమాత్రం ఫోన్లలోకి చొరబడడం సాధ్యంకాని రీతిలో ఐడీలను నిగూఢపరిచినట్లు యాపిల్ స్పష్టం చేసిందన్నారు. యాపిల్ పరికరాలు భద్రమైనవైతే 150 దేశాల ప్రజలకు నోటిఫికేషన్లు ఎందుకు వచ్చాయో ఆ సంస్థ స్పష్టతనివ్వాలని కేంద్ర ఐటీ శాఖ సహాయ మంత్రి రాజీవ్ చంద్రశేఖర్ అన్నారు.

**ఒక్కోసారి నకిలీ హెచ్చరికలు వస్తుంటాయి: యాపిల్**

ఐఫోన్ తయారీ సంస్థ యాపిల్ ఈ ఆరోపణలపై స్పందించింది. నోటిఫికేషన్లను ప్రభుత్వ ప్రాయోజిత వ్యక్తులకు ఆపాదించలేమంది. 'యాపిల్ ఫోన్లకు వచ్చే కొన్ని అలర్ట్ నోటిఫికేషన్లు నకిలీ హెచ్చరికలు అయిఉండొచ్చు. కొన్ని దాడులను గుర్తించలేం కూడా. నోటిఫికేషన్ జారీకి కారణాలను వెల్లడించలేం. దానిని బయటపెడితే హ్యాకర్లు భవిష్యత్తులో మా నిఘా నుంచి తప్పించుకునే అవకాశముంది' అని తెలిపింది. సంప్రదాయ సైబర్ నేరగాళ్లతో పోలిస్తే ప్రభుత్వ సహకారంతో దాడులు చేసేవారు అసాధారణ వనరుల్ని విని యోగిస్తారని, వారిని గుర్తించి కళ్లెం వేయడం కష్టమని పేర్కొంది. ఈ-మెయిల్ అటాచ్‌మెంట్లు, ఎస్ఎంఎస్‌ల ద్వారా లింకులు పంపి హ్యాక్ చేస్తారని, అలాంటివి తెరవవద్దని హెచ్చరించింది. ప్రాయోజిత దాడులు అధునాతనంగా ఉంటాయని, వాటికి బాగా నిధులు లభిస్తుంటాయని పేర్కొంది.

**ప్రధాని ప్రాణం ఆ చిలుకలో ఉంది: కాంగ్రెస్**

ప్రధాని మోదీ ప్రాణం అదానీ అనే చిలుకలో ఉందని, అదానీని ప్రశ్నిస్తున్నందుకు కేంద్ర ప్రభుత్వం ప్రతిపక్ష ఎంపీల ఫోన్లలోకి చొరబడుతోందని రాహుల్ గాంధీ దిల్లీలో విలేకరుల సమావేశంలో ఆరోపించారు. అదానీపై ఎవరు విమర్శలు గుప్పించినా వెంటనే నిఘావర్గాలు, ఈడీ, సీబీఐల దాడి మొదలవుతోందని పేర్కొన్నారు. ప్రధాని మొదటి స్థానంలో, అదానీ రెండో స్థానంలో, అమిత్‌షా మూడో స్థానంలో ఉంటారని ఇదివరకు తాను అనుకునేవాడినని, కానీ అదానీ తర్వాతి స్థానాల్లో మిగతా ఇద్దరు ఉన్నట్లు రూఢీ అయిందన్నారు. మన్మోహన్‌సింగ్, వాజ్‌పేయీ వంటి నేతల సర్కార్ల హయాంలో ఇలాంటివి జరిగిఉంటే ప్రభుత్వాలు కూలిపోయేవన్నారు. దేశంలో మౌలిక వసతులన్నింటినీ అదానీకే అప్పగించారని ఆరోపించారు. దీనికి వ్యతిరేకంగా పోరాడడంలో ఎట్టిపరిస్థితుల్లోనూ వెనక్కి తగ్గబోమన్నారు. కావాలంటే తన ఫోన్ ఇస్తానని, ప్రభుత్వ బెదిరింపులకు భయపడేది లేదని స్పష్టంచేశారు. ఈస్టిండియా కంపెనీ తరహా గుత్తాధిపత్యంలో మన దేశం ఉందని చెప్పారు. అదానీపై వ్యక్తిగతంగా తనకు వ్యతిరేకత లేదనీ, ఆయన గుత్తాధిపత్య ధోరణిపైనే పోరాడుతున్నానని అన్నారు.

**నా ఫోన్‌కూ హ్యాక్ సందేశం వచ్చింది: మంత్రి కేటీఆర్**

తనకు ఫోన్‌కు కూడా హ్యాక్ అయినట్లుసందేశం వచ్చిందని మంత్రి కేటీఆర్ ఎక్స్‌లో పేర్కొన్నారు. ప్రతిపక్షాలను టార్గెట్ చేసేందుకు భాజపా ఎంతకైనా దిగజారుతుందని ఆయన ఆరోపించారు.

# బీజేపీకి గుడ్ బై చెప్పిన వివేక్ వెంకటస్వామి




**హైదరాబాద్, (విశాఖ సమాచారమ్):** అవును.. అంతా అనుకున్నట్లే జరిగింది.. ఎన్నికల ముందు.. అది కూడా అభ్యర్థుల ప్రకటన ముందు కమలం పార్టీకి కోలుకోలేని షాక్ తగిలింది. సీనియర్ నేత, మాజీ ఎంపీ వివేక్ వెంకటస్వామి బీజేపీకి గుడ్ బై చెప్పేశారు. బుధవారం ఉదయం కాషాయ పార్టీకి రాజీనామా చేశారు. తన రాజీనామా లేఖను తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు కిషన్ రెడ్డికి పంపారు. ఇవాళ తన కుమారుడు వంశీతో కలిసి అగ్రనేత రాహుల్ గాంధీ సమక్షంలో వివేక్ కాంగ్రెస్ కండువా కప్పుకోబోతున్నారు. రాహుల్ హైదరాబాద్‌లోని నోవాటెల్ హోటల్‌లో ఉన్నారు. కాగా.. ప్రస్తుతం బీజేపీ మేనిఫెస్టో కమిటి చైర్మన్‌గా వివేక్ ఉన్న సంగతి తెలిసిందే. ఇదిలా ఉంటే.. వివేక్ ఎంపీగా బరిలో దిగే ఛాన్స్ ఉన్నట్లు తెలియవచ్చింది. ఆయన బాటలోనే మరికొంత బీజేపీ సీనియర్లు కాంగ్రెస్‌లో చేరనున్నట్లు తెలుస్తోంది. ఇదే గనుక జరిగితే కాంగ్రెస్ శ్రేణుల్లో మరింత జోష్ రావడం ఖాయంగా కనిపిస్తోంది.

ఈ మధ్యే ఇలా..!

ఇటీవలే టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి.. వివేక్‌తో భేటీ అయ్యారు. రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ మండలం అజీజ్‌నగర్ పరిధిలోని వివేక్ వ్యవసాయ క్షేత్రానికి రేవంత్ గన్‌మెన్ కూడా లేకుండా ఒంటరిగా వచ్చారు. దాదాపు గంటన్నరపాటు ఆయనతో చర్చించారు. ఈ సందర్భంగా వివేక్‌ను కాంగ్రెస్ పార్టీలోకి రావాల్సిందిగా రేవంత్ ఆహ్వానించారు. అయితే.. సరిగ్గా రెండు సంవత్సరాల క్రితం కాంగ్రెస్‌ను వీడి బీజేపీలో చేరిన నేతలంతా తిరిగి సొంతగూటికి చేరుకుంటుండటం చర్చనీయాంశంగా మారింది. బంపరాఫర్!

విశ్వసనీయ వర్గాల సమాచారం మేరకు వివేక్ కుటుంబానికి కాంగ్రెస్ బంపర్ ఆఫర్ ఇచ్చినట్లు తెలియవచ్చింది. వివేక్ కుమారుడు వంశీకి చెన్నూరు ఎమ్మెల్యే టికెట్ ఇచ్చేందుకు కాంగ్రెస్ ఒప్పుకుందని తెలుస్తోంది. వివేక్ మాత్రం పెద్దపల్లి ఎంపీ బరిలోకి దిగనున్నారు. కాగా.. ఇప్పటికే వివేక్ సోదరుడు, మాజీ మంత్రి వినోద్‌కు బెల్లంపల్లి టికెట్ ఇచ్చిన సంగతి తెలిసిందే. త్వరలో రానున్న మూడో జాబితాలో వివేక్, వంశీ పేర్లు ఉంటాయని తెలుస్తోంది.

# విజయనగరంలో జూనియర్ వైద్యుడిపై దాడి

**విజయనగరం, (విశాఖ సమాచారమ్):** విజయనగరం సర్వజన ఆసుపత్రికి వైద్యం కోసం వెళ్లిన కొందరు యువకులు... విధినిర్వహణలో ఉన్న జూనియర్ వైద్యుడిపై దాడికి పాల్పడ్డారు. ఈ ఘటన సోమవారం అర్ధరాత్రి జరిగింది. వైద్యసిబ్బంది తెలిపిన వివరాల ప్రకారం.. రోడ్డుప్రమాదంలో తమ స్నేహితుడికి గాయాలయ్యాయని కొందరు యువకులు రాత్రి 2గంటల సమయంలో ఆసుపత్రికి వెళ్లారు. ఆ సమయంలో జూనియర్ వైద్యుడు పి.రాజుతో పాటు మరో వైద్యురాలు విధుల్లో ఉన్నారు. ఆమెను వారు అసభ్య పదజాలంతో దూషించగా, రాజు అడ్డుకునే ప్రయత్నం చేశారు. ఎంతకీ వినకపోవడంతో సెక్యూరిటీ గార్డులను పిలిచారు. గార్డులు వచ్చేలోపు ఆ యువకులు రాజుపై దాడికి పాల్పడ్డారు. అక్కడి రోగులు, వారి సహాయకులు అప్రమత్తమయ్యేసరికి యువకులు పరారయ్యారు. మంగళవారం ఉదయం జూనియర్ వైద్యులంతా ఆసుపత్రి ముందు ఆందోళన చేపట్టారు. విషయం తెలుసుకున్న తెదేపా పొలిట్‌బ్యూరో సభ్యుడు అశోక్ గజపతిరాజు ఆసుపత్రికి వచ్చి డీఎస్పీతో, ఆసుపత్రి సూపరింటెండెంట్ ఆనందినితో మాట్లాడారు. వైద్యులపై దాడులకు పాల్పడినవారిని శిక్షించాలని వారిద్దరినీ కోరారు. రైలుప్రమాద బాధితులకు చెక్కులు ఇచ్చేందుకు వచ్చిన ఎంపీ బెల్లాన చంద్రశేఖర్, జడ్పీ ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి, డీఎస్పీ ఆర్.గోవిందరావుకు వైద్యులంతా వినతిపత్రాలు అందజేశారు. ఆసుపత్రి ఆర్ఎంవో సురేష్‌ను 'న్యూస్‌టుడే' వివరణ కోరగా ఒకటో పట్టణ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశామన్నారు. దాడికి పాల్పడినవారు విశాఖ నుంచి పైడితల్లి ఉత్సవాలకు వచ్చినట్లు భావిస్తున్నామని, అంతకుమించి వివరాలు తెలియట్లేదని ఆసుపత్రి వర్గాలు పేర్కొన్నాయి.

# మరాఠా కోటా లపై అఖిలపక్ష సమావేశం



ముంబై: మరాఠా రిజర్వేషన్ అంశంపై బుధవారం మహారాష్ట్ర సీఎం ఏక్‌నాథ్ షిండే అధ్యక్షతన అఖిలపక్ష సమావేశం జరిగింది. ముంబైలోని వాకేశ్వర్‌లోని సహ్యాద్రి గెస్ట్ హౌస్‌లో ఈ సమావేశం జరిగింది. ప్రస్తుతం జరుగుతున్న సీఎం షిండే కీలక సమావేశానికి డిప్యూటీ సీఎం దేవేంద్ర ఫడ్నవీస్, గిరీష్ మహాజన్, ఛగన్ భుజబల్ వంటి కేబినెట్ మంత్రులు, శరద్ పవార్ సహా విపక్షాలకు చెందిన ప్రముఖ నేతలు కూడా హాజరవుతున్నారు.

అయితే, ఈ సమావేశానికి సేన (యుబిటి) పార్టీ ప్రతినిధులు కనిపించలేదు. అఖిలపక్ష సమావేశానికి తమను ఆహ్వానించనందుకు మహారాష్ట్ర ప్రభుత్వంపై సేన (యుబిటి) ఎంపి సంజయ్ రౌత్ నినదించిన తర్వాత

అఖిలపక్ష సమావేశానికి సేన (యుబిటి)ని ఆహ్వానించలేదని సంజయ్ రౌత్ ఆరోపించారు

మరాఠా రిజర్వేషన్‌పై మహారాష్ట్ర ప్రభుత్వం పిలిచిన అఖిలపక్ష సమావేశానికి తమ పార్టీ ఎంపీలు, ఎమ్మెల్యేలకు ఆహ్వానం పంపలేదని రౌత్ ఉదయం ఆరోపించారు. సున్నా శాసనసభ్యులు ఉన్న పార్టీని సమావేశానికి ఆహ్వానించగా, 16 మంది ఎమ్మెల్యేలు, 6 మంది ఎంపీలు ఉన్న తమ పార్టీకి ఆహ్వానం అందలేదని శివసేన (యుబిటి) నాయకుడు చెప్పారు.

సోషల్ మీడియా వేదికగా, ఎక్స్, రౌత్ పోస్ట్ చేస్తూ, "ఈ ప్రభుత్వాన్ని ఏమి చేయాలి? మహారాష్ట్ర మంటల్లో ఉన్నప్పటికీ, ఈ సిగ్గులేని రాజకీయం కొనసాగుతోంది. ముఖ్యమంత్రి మరాఠా రిజర్వేషన్‌పై అఖిలపక్ష సమావేశాన్ని పిలిచారు. శివసేనను ఆహ్వానించలేదు. ఆ సమావేశం.. శివసేనకు 16 మంది ఎమ్మెల్యేలు, 6 మంది ఎంపీలు ఉన్నారు.సుప్రీంకోర్టులో కేసు నడుస్తోంది.. ఒక ఎమ్మెల్యే ఉన్న వారికి ఆహ్వానం.. ఎమ్మెల్యే లేని వారికి కూడా ఆహ్వానం.. కానీ శివసేన కన్ను.. అంబాదాస్ దాన్వే ప్రతిపక్ష నాయకునిగా ఆహ్వానించారు.సరే.. మాకు ముచ్చె మటలు పట్టడం ఇష్టం లేదు.. అయితే ప్రశ్న పరిష్కరించండి.. జరంగే-పాటిల్‌ల ప్రాణాలను కాపాడండి.. రాజ్యాంగేతర ప్రభుత్వం అనే అంశం నిండిపోయింది.. లెక్కలు వేసే సమయం ఆసన్నమైంది. . జై మహారాష్ట్ర!"

రిజర్వేషన్లపై జారంగే-పాటిల్ ఆందోళన కొనసాగిస్తున్నారు

కాగా, కోటా కార్యకర్త మనోజ్ జరంగే వారం రోజులుగా నిరవధిక నిరాహార దీక్ష చేస్తున్నారు. సీఎం ఏక్‌నాథ్ షిండే పరిష్కారానికి హామీ ఇవ్వడంతో మంగళవారం మరాఠా రిజర్వేషన్ కార్యకర్త తాగునీటిని ప్రారంభించాలని నిర్ణయించుకున్నారు.

అయితే జరంగే-పాటిల్ ఘనమైన ఆహారం తినడానికి నిరాకరిస్తూ తన ఆందోళనను కొనసాగిస్తున్నాడు. మరో రెండు రోజులు నీళ్లు తాగుతానని, అయితే కుంబీ కుల ధృవీకరణ పత్రాలు ఇవ్వడం ద్వారా మరాఠాలను ఓబీసీ కేటగిరీ కింద ఉంచడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైతే తన పూర్తి నిరాహార దీక్షను తిరిగి ప్రారంభిస్తానని పాటిల్ చెప్పారు.మరాఠా రిజర్వేషన్ డిమాండ్‌పై చర్చించడానికి ప్రభుత్వం ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేయాలని కూడా ఉద్యమకారుడు డిమాండ్ చేశారు.

# పోలీసులతోనే ఆటలా..? తెలివిగా షాకిచ్చారుగా.. ..!




ఇప్పటితరం యువత వెర్రి సాధారణమైంది కాదు. కేవలం అబ్బాయిలే కాకుండా అమ్మాయిలు కూడా ఈ విషయంలో రెండడుగులు ముందే ఉంటారు. ఓ యువతి ట్విట్టర్ వేదికగా పోలీసులను ట్యాగ్ చేసి మరీ సుఖం అనేది లేకుండా పోయింది, దాన్ని వెతికితీసుకొచ్చివ్వండి అని ట్వీట్ చేసింది. ఈ ట్వీట్ చూసిన పోలీసులు లైట్ తీసుకోలేదు. అలాగని ఆమెను వారు ఏమీ అనలేదు. కానీ వారి శైలి లో వారు ఆమెకు ఇచ్చిన సమాధానం ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఈ ట్వీట్ లు చూసిన నెటిజన్లు 'పోలీసులు మంచి షాకే ఇచ్చారుగా' అని కామెంట్స్ చేస్తున్నారు.

వరుణ్ సందేశ్ నటించిన కొత్తబంగారు లోకం సినిమా అందరికీ గుర్తుండే ఉంటుంది. ఇందులో వరుణ్ సందేశ్ తరగతిలోని బ్లాక్ బోర్డ్ మీద 'నా హృదయం గ్రౌండ్ లో పడిపోయింది దొరికినవాళ్లు తెచ్చివ్వండి' అంటూ చాలా తుంటరిగా రాస్తాడు. ఇప్పుడు ఇదే విధంగా ఓ యువతి ట్విట్టర్ లో తుంటరి పని చేసింది. వేదిక ఆర్య అనే ఓ యువతి ట్విట్టర్‌లో 'నాకు సుఖం అనేది లేకుండా పోయింది దాన్ని వెతికి తెచ్చివ్వమని అడగడానికి నేను పోలిస్ స్టేషన్ కు వెళ్తాను' అని పోస్ట్ చేసింది. దీనికి ముంబై పోలీసులను ట్యాగ్ కూడా చేసింది. యువతి పోస్ట్ ను ముంబై పోలీసులు చూడనే చూశారు. చూడగానే వారు ఊరికే ఉండలేదు. ఆ యువతికి చాలా తెలివిగా సమాధానం ఇచ్చారు. 'శ్రీమతి ఆర్య! మీకు మాపై ఉన్న నమ్మకానికి మేము మిమ్మల్ని అభినందిస్తున్నాము. మాలో చాలామంది సుఖాన్ని వెతికి పట్టుకునే పనిలో ఉన్నారు. అయితే సుఖం మీ మనసులోనే ఉంటుందని గ్రహించగలరు. మీకు ఇంకా ఏదైనా సందేహం ఉంటే నిరభ్యరంతంగా మా వద్దకు రావచ్చు' అంటూ ఆ యువతికి ప్రత్యుత్తరం ఇచ్చారు.

యువతి ట్వీట్, పోలీసులు స్పందించిన విధానం, వారు ఆ యువతికి చెప్పిన సమాధానం నెటిజన్లను ఆకట్టుకుంటోంది. ఈ ట్వీట్ లను Debangana Ghosh అనే ట్విట్టర్ ఎక్స్ అకౌంట్ నుండి షేర్ చేసారు. ముంబై పోలీసుల సోషల్ మీడియా గేమ్ ఫైర్ మీద ఉంది' అంటూ క్యాప్షన్ మెన్షన్ చేశారు. ఈ పోస్ట్ చూసిన నెటిజన్లు పలువిధాలుగా స్పందిస్తున్నారు. 'ముంబై పోలీసుల హాస్యం, వారు స్పందించే తీరు చాలా బాగుంటుంది' అని ఒకరు కామెంట్ చేశారు. 'పోలీసులు మహిళకు చాలాబాగా రిప్లే ఇచ్చారు' అని మరొకరు కామెంట్ చేశారు. చాలామంది పోలీసుల తెలివిని మెచ్చుకుంటున్నారు.

## ఆంధ్రప్రదేశ్‌లో కమల వికాసం ఎప్పుడో ........!? అవసరం (రాజకీయ పార్టీల చరిత్ర)

మాకల సూర్యప్రకాష్

(నిన్నటి తరువాయి)

అసలు విశాఖ ఉక్కు కర్మాగారం ఉద్యోగులు, కార్మికులకు ఒక్కరికి కూడా నష్టం జరగదు. వారు చేసే పని మారదు. కాకపోతే ప్రైవేటు యాజమాన్యం వల్ల ఉద్యోగులు, కార్మికులు ఇంతకుముందులా ఆడుకోవడం, అవినీతికి పాలువడడం సాధ్యపడదు. వారు బాధ్యతగా పనిచేయవలసివస్తుంది.

కాబట్టి ప్రజలైనా కేంద్రంలోని బి.జె.పి. ప్రభుత్వం రాష్ట్రంలోని ప్రభుత్వరంగ సంస్థను అమ్మేస్తోందన్న కోణంలో కాక దేశ సంపదను వృథా చేయకుండా సద్వినియోగం చేసే నిర్ణయాలను, సమర్థించి, మన రాష్ట్రంలో బి.జె.పి. పై వున్న మచ్చను పోగొట్టాలి.

రాష్ట్ర ప్రజలందరు కమలం పార్టీ ఏ పార్టీతోను పొత్తులు పెట్టుకోకుండా ఒంటరిగా పోటీలోకి దిగి మేమున్నామనే నమ్మకాన్ని కలిగిస్తూ, కేంద్రంతోపాటు రాష్ట్రంలో కూడా "డబులింజిన్ సర్కార్" ను ఏర్పాటు చేయాలనే కోరుకుంటున్నారు. అందుకు బి.జె.పి. పార్టీ సిద్ధపడాలి. రాష్ట్ర నాయకులు కష్టపడాలి. అప్పుడు మాత్రమే ఆంధ్రప్రదేశ్ ప్రజలు మద్ధతుగా నిలుస్తారు. ఓట్లూ వేస్తారు, సీట్లూ ఇస్తారు. రాష్ట్రంలో ప్రభుత్వ ఏర్పాటునూ స్వాగతిస్తారు. పొత్తులతో సరిపెట్టుకుంటామంటే! ముఖం చాటేస్తారు.

**తస్మాత్ జాగ్రత్త జాగ్రత్త !**

కేంద్రంలో సుస్థిరమైన, శక్తివంతమైన భారతీయ జనతాపార్టీ (బి.జె.పి.) అధికారంలోని నరేంద్రమోడి ప్రభుత్వాన్ని గద్దెదించాలని అనేక శక్తులు ఇంటా బయటా కాచుకొని కూర్చున్నాయి. వాటిని ఎదుర్కోవడం ప్రజలవల్లే సాధ్యం. ఎందుకంటే మనదేశంలో జరిగే ఎన్నికల్లో మోడి ప్రభుత్వాన్ని ఓడించడానికి దేశ, విదేశాలలో అనేక శక్తులు పనిచేస్తున్నాయి. మన వేళ్ళతో మన కళ్ళే పొడవడానికి శతవిధాల ప్రయత్నం చేస్తున్నాయి. కాబట్టి ప్రజలంతా ఒక్కసారి క్రింది విషయాలను అవగాహన చేసుకొని, ఆలోచించి, పదిమందికి తెలియజేయండి.

1. మన దేశానికి మిత్రదేశమైనా, శత్రుదేశమైనా మన దేశం అభివృద్ధిని, ఎదుగుదలను కోరుకోవు. శత్రు దేశమైతే బహిరంగంగా మనదేశాన్ని దెబ్బతీయడానికి ప్రయత్నిస్తాయి. మిత్రదేశమైతే వాళ్ళ స్వప్రయోజనాలకు మన దేశాన్ని వాడుకుంటూ, సహకరిస్తాయి. మన దేశం అభివృద్ధి చెందుతుంటే దానిని నిరోదించడానికి ప్రభుత్వ మార్పుకై ప్రయత్నిస్తాయి. కాబట్టి రాబోయే 2024 ఎన్నికల్లో మోడీ ప్రభుత్వాన్ని గద్దె దించడానికి చాపక్రింద నీరులా ప్రజల్లో మోడీ పట్ల, బి.జె.పి. పట్ల వ్యతిరేకంగా కథనాలు సృష్టిస్తూ, ప్రచారం చేస్తూ, ప్రతిపక్షాలకు సహకరిస్తున్నాయి. పొరుగునున్న శత్రుదేశాలు, అగ్రరాజ్యాలు ఈ పనిని ఇంకా ఎక్కువగా చేస్తున్నాయి.

2. మనిషి మాంసం రుచి చూసిన పులిలా అధికారం అనుభవించిన రాజకీయ పార్టీలు ప్రతిపక్షంలో ఉండలేవు. ఎన్ని ఎత్తులైనా వేస్తాయి. ఎన్ని కుయుక్తులైనా పన్నుతాయి. వాటి మాటలూ, హామీలు నమ్మితే మన దేశం పని, రాష్ట్రం పని అంతే సంగతులు. తస్మాత్ జాగ్రత్త, జాగ్రత్త.

3. అవినీతి పరులకు నీతి వంతమైన ప్రభుత్వాలు అధికారంలో వుండటం అస్సలు రుచించదు. అవినీతి పరులకు దేశాభివృద్ధి, సమాజాభివృద్ధి వంటివి ఏవీ పట్టవు. అడ్డంగా దేశాన్ని, సమాజాన్ని ఎలా దోచుకోవాలా అనే ఆలోచిస్తారు. ఎన్నికల్లో అవినీతి రహిత ప్రభుత్వాలను దింపడానికి ప్రతిపక్షాలతో ఎన్ని పన్నాగాలైనా పన్నుతారు.

4. ప్రభుత్వం క్రమశిక్షణగా వుంటూ, అధికారులు, ఉద్యోగులందరిని క్రమశిక్షణతో పనిచేయమంటే కొందరు ఉద్యోగులకు నచ్చదు. అటువంటి ప్రభుత్వాలను గద్దె దించడానికి వారు పనికట్టుకు ప్రచారం చేస్తారు. తస్మాత్ జాగ్రత్త జాగ్రత్త!

5. ఉచితాలు, సబ్సిడీలు వల్ల దేశం దివాళా తీస్తుంది. దేశం అభివృద్ధి చెందదు. అనే మాటలు ఎక్కువమంది ప్రజలకు నచ్చదు. వాళ్ళు ఉచితాలకే ఓట్లు వేస్తున్నారు. దాని వల్ల వచ్చే నష్టాలు, కష్టాలు మన పొరుగు దేశాలలో చూస్తున్నాం. సబ్సిడీల వల్ల మొత్తం వ్యవస్తే కుప్పకూలుతుంది.

6. ఉల్లిపాయల రేటు పెరిగిందని, టమోటా దొరకడం లేదని, గ్యాస్ ధర పెరిగిందని, పెట్రోల్ ధర మండిపోతోందని సుస్థిరమైన, సమర్థవంతమైన ప్రభుత్వాలకు ఓటు వేయకుండా అసమర్థ, ప్రాంతీయ సంకీర్ణ పార్టీలకు ఓట్లు వేస్తే, ధరల మాట అటుంచండి. అవి దేశంలో దొరకనే దొరకవు.

గ్యాస్, పెట్రోలు ధరలు మన ప్రభుత్వాల చేతిలో వుండవు. అంతర్జాతీయ మార్కెట్‌పై ఆధారపడి వుంటాయి. పెరిగే ధరలను ప్రజలు భరించాలి, లేకపోతే ప్రభుత్వాలు భరించాలి. వీటి ధరలు పెంచకపోతే విదేశీ అప్పులు పెరిగిపోయి ప్రభుత్వాలు దివాళా తీస్తాయి. గత ప్రభుత్వం అలా చేస్తే, మోడీ ప్రభుత్వం అంతర్జాతీయ మార్కెట్‌కు అనుగుణంగా ధరలు పెంచుతూ గత ప్రభుత్వం మిగిల్చిన అప్పుల భారం తీర్చింది.

ఇక ఉల్లిపాయలు, టమోటాలు, బంగాళాదుంపల ధరల విషయానికొస్తే పంట దిగుబడి, స్థానిక ప్రభుత్వాల నిర్ణయాలు, దళారులు, వ్యాపారస్తుల చేతుల్లో ఉంటాయి. కేంద్రం ఏమీ చేయలేదు. కానీ ఈ అంశాలను ప్రతిపక్ష నాయకులు ప్రజల్లోకి బలంగా తీసుకువెళ్ళి, ఎన్నికల్లో ప్రచార అస్త్రాలుగా వాడుకొని, రాజకీయ లబ్ధికోసం చూస్తున్నారు. ఇంకా ఎన్నికల కోసం కృత్రిమ కొరతకూడా సృష్టిస్తారు. తస్మాత్ జాగ్రత్త జాగ్రత్త!

7. కేంద్రంలోని మోడీ ప్రభుత్వాన్ని గద్దె దించడానికి ఎంతకైనా దిగజారి, దేశంలో మత కలహాలు, ఒక వర్గంపై దాడులు, కులాల మధ్య కొట్లాటలు, మహిళలపై అత్యాచారాలు వంటి అంశాలను సృష్టించి, వాటికి ప్రభుత్వానిదే బాధ్యత అంటూ దుష్ప్రచారాలు చేస్తారు. వాటిని నిజమని ప్రజలు నమ్మి సుస్థిరమైన మోడీ ప్రభుత్వాన్ని మారిస్తే, మన దేశ భద్రత, భవిష్యత్ గాలిలో దీపమైపోతాయి. తస్మాత్ జాగ్రత్త జాగ్రత్త!

8. మెజార్టీలైన, మైనార్టీలైనా మన దేశంలో అంతా సమానమే. కానీ కొన్ని రాజకీయ పార్టీలు మతపరంగా రెచ్చగొడుతూ, మైనార్టీలకు ఏదో జరిగిపోతుందని అభద్రతా భావాన్ని రెచ్చగొట్టి, మాకు అధికారం ఇస్తే, మైనార్టీలకు రక్షణ కల్పిస్తాం అంటూ వారు గెలవడానికి మైనార్టీలను వాడుకుంటున్నారు. ఒక్కసారి ఆలోచించండి. **(మిగతా రేపటి సంచికలో)**

# డ్రగ్స్ వల్ల కలిగే నష్టాలపై అవగాహన సదస్సు



**యలమంచిలి, (విశాఖ సమాచారమ్):** అనకాపల్లి జిల్లా ఎస్ ఈ బి జాయింట్ డైరెక్టర్ విజయ భాస్కర్ ఆదేశాల మేరకు డ్రగ్స్ వినియోగంపై యువకులు, విద్యార్థులకు ఎస్ఇబి ఎస్సై కె.ఎస్.గణేష్ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా యలమంచిలి పట్టణంలో గల గీతాంజలి విద్యా సంస్థలో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడుతూ డ్రగ్స్ వాడినా, అమ్మినా జైలు శిక్ష పడుతుందన్నారు. విద్యార్థులు చాలా జాగ్రత్తగా ఉండాలని ఒక్కసారి డ్రగ్స్ కి అలవాటు పడితే భవిష్యత్ ప్రశ్నార్థకమవ్వడంతో పాటుగా అనేక ప్రమాదాలు సంభవిస్తాయన్నారు. డిప్రెషన్, మతిస్థిమితం కోల్పోవడం, ఆందోళన వంటి మానసిక సమ్యలు వస్తాయన్నారు. గుండె సంబంధిత, శ్వాసకోశ వ్యాధులు,మూత్రపిండాలు దెబ్బతినడం వంటి దీర్ఘకాలిక సమస్యలు వస్తాయన్నారు. డ్రగ్స్ వినియోగం వ్యసనంగా మారి ఒక్కోసారి మరణానికి దారితీస్తుందని వివరించారు. మత్తు పదార్థాల భారిన పడకుండా యువత జాగ్రత్తగా ఉండాన్నారు.డ్రగ్స్ ని వాడినా, అమ్మినా,ఎవరికైనా వాడమని ప్రేరణ కల్పించినా జైలుకు వెళ్లడం ఖాయమన్నారు. విద్యార్థులు తమ పరిధిలో ఎవరైనా డ్రగ్స్ వినియోగిస్తున్నట్టు అనుమానం వస్తే 14500 టోల్ ఫ్రీ నెంబర్ కి ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ పి.వి.ఎస్.ఈశ్వరదత్తు,ఎక్సైజ్ సిబ్బంది చంద్రరావు, కళాశాల అధ్యాపకులు శ్రీనివాస్, కరుణ, సి.హెచ్.లక్ష్మి, దుర్గాప్రసాద్, పద్మ, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# 275 కోట్ల అంచనా పెట్టుబడితో ఇంటిగ్రేటెడ్ వేర్‌హౌస్‌పై పెట్టుబడి





ప్రాజెక్ట్‌లో 6 కోట్ల పెట్టుబడితో రెండు కొత్త గ్రాబ్‌లు మరియు రెండు కొత్త కార్గో హాపర్‌ల సౌకర్యం ఉంది. ఈ కొత్త పరికరాలు కార్గోను సమర్థవంతంగా నిర్వహించగల పోర్ట్ సామర్థ్యాన్ని పెంపొందిస్తాయని మరియు తక్కువ టర్నరౌండ్ సమయాన్ని కలిగిస్తుందని ఇక్కడ ఒక ప్రకటనలో తెలిపింది.

ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 45 కోట్ల పెట్టుబడితో కొత్త రైల్వే లోకోమోటివ్‌లు, వేర్‌హౌసింగ్, రోడ్లు , రైల్వే మౌలిక సదుపాయాలను ఇది ఇప్పటికే ప్రవేశపెట్టింది. ఇది కాకుండా, పోర్ట్ ప్రస్తుతం 275 కోట్ల అంచనా పెట్టుబడితో వ్యవసాయం మరియు ఎరువుల కార్గోల కోసం ఇంటిగ్రేటెడ్ వేర్‌హౌస్‌పై పెట్టుబడి పెడుతోంది మరియు ఇది 2024లో పని చేస్తుంది.

# అమరజీవి త్యాగఫలమే ఆంధ్ర ప్రదేశ్ అవతరణ



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** స్వాతంత్ర సమరయోధులు అమరజీవి పొట్టి శ్రీరాములు త్యాగఫలమే నేడు ఆంధ్ర ప్రదేశ్ అవతరణ దినోత్సవం అని నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి పేర్కొన్నారు. బుధవారం ఆమె ఆంధ్రప్రదేశ్ అవతరణ దినోత్సవం సందర్భంగా జివిఎంసి ప్రధాన కార్యాలయంలో అమరజీవి పొట్టి శ్రీరాములు గారి చిత్రపటానికి జివి ఎంసి కమిషనర్ సి.ఎం.సాయికాంత్ వర్మతో కలిసి పూల మాలవేసి, అంజలిని ఘటించారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ తెలుగు భాషా ప్రయుక్త రాష్ట్రంగా ఏర్పడే అయ్యేందుకు అమరజీవి పొట్టి శ్రీరాములు ఆశయ సాధన, త్యాగ ఫలమే నేటి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవతరణ పండుగజరుపుకుంటున్నామనితెలిపా రు.

ఈ కార్యక్రమంలో నగర మేయర్ మాట్లాడుతూ ఉమ్మడి మద్రాస్ రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ ఉండేదని దేశంలో తొలి బాషా ప్రయుక్త రాష్ట్రంగా ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ గుర్తింపు పొందిందన్నారు. బాషా ప్రయుక్త రాష్ట్రాలు ఏర్పాటు చేయాలన్న అమరజీవి పొట్టి శ్రీరాములు వారి ఆశయమే నేడు ఆంధ్ర రాష్ట్ర పండుగగా ఆంధ్ర ప్రదేశ్ అవతరణ దినోత్సవాన్ని మనమందరం జరుపుకుంటున్నా మన్నారు. తెలుగు వారి కొరకు ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు కొరకు పొట్టి శ్రీరాములు ఆమరణ నిరాహార దీక్ష చేసి ప్రాణ త్యాగం చేశారని, దాని ఫలితంగా 1956 నవంబర్ 1వ తేదీన కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంగా ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. అనంతరం జివిఎంసి ఉన్నతాధికారులు, ఉద్యోగులు, సిబ్బంది పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలతో అంజలిని ఘటించారు.

ఈ కార్యక్రమంలో జివిఎంసి ఫోర్ లీడర్ బాణాల శ్రీనివాసరావు, జివిఎంసి అదనపు కమిషనర్లు డాక్టర్ వై.శ్రీనివాసరావు, డాక్టర్ వి.సన్యాసిరావు, ఎగ్జామినర్ అఫ్ అకౌంట్స్ వాసుదేవ రెడ్డి, చీఫ్ సిటీ ప్లానర్ సురేష్, ప్రధాన వైద్యాధికారి డాక్టర్ నరేష్ కుమార్, ఇతర ఉన్నతాధికారులు, జివిఎంసి ఉద్యోగులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# జనసేనతో పొత్తు.. అయోమయంలో బీజేపీ నేతలు

**హైదరాబాద్:** జనసేనతో పొత్తుతో బీజేపీ నేతల్లో అయోమయ పరిస్థితి నెలకొంది. కొన్ని సీట్లు జనసేనకు కేటాయించే అవకాశం ఉండటంతో బీజేపీ ఆశావాహులు ఆందోళన వ్యక్తం చేశారు. మరోవైపు మెదటి జాబితాలో కొందరు అభ్యర్థులను మార్చాలని బీజేపీలో డిమాండ్స్ వినిపిస్తున్నాయి. వరంగల్ వెస్ట్ సీటు రాకపోవడంతో రాకేష్ రెడ్డి ఇండిపెండెంట్‌గా బరిలో దిగాలని భావిస్తోన్నట్లు సమాచారం. యాకత్‌పుర అభ్యర్థిని వీరేందర్ యాదవ్‌కు మార్చాలని స్థానిక బీజేపీ నేతలు పట్టుబడుతున్నారు. అలాగే నర్సాపూర్ టికెట్‌ను మురళీయాదవ్‌కు కేటాయించటాన్ని గోపి వర్గం వ్యతిరేకిస్తోన్న పరిస్థితి. అటు కూకట్‌పల్లి సీటును జనసేనకు ఇవ్వొద్దని స్థానిక బీజేపీ నేతలు ఆందోళనలు చేస్తున్నారు. ఈ క్రమంలో జనసేనకు టికెట్ల కేటాయింపులో బీజేపీ అధిష్టానం ఎలాంటి నిర్ణయం తీసుకోబోతుందో చూడాలి.

# ఖనిజ సంపదను దోచేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కుట్ర



**కురుపాం:** రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం తో జోడి కట్టి అడవిలో విలువైన ఖనిజ సంపదను దోచేందుకు ఆదివాసీ చట్టాలు ను సవరణ చేస్తూశకుట్రలు చేస్తోందని కోరన్న మంగన్న ఉద్యమ స్ఫూర్తితో ఐక్య పోరాటానికి ఆదివాసీలంతా సిద్ధం కావాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గసభ్యులు గుజ్జల ఈశ్వరయ్య, పి.కామేశ్వరరావు లు పిలుపునిచ్చారు. గుమ్మలక్ష్మీపురం లో ఘనంగా కోరన్న మంగన్న వర్దంతి సభ ను మన్యం జిల్లా సిపిఐ బృందం ఘనంగా నిర్వహించారు. రాష్ట్రంలో నాలుగున్నర ఏళ్లుగా చేసిన అభివృద్ధి కన్నా దోపిడీ యో అదికం అని విమర్శించారు. ఏజెన్సీ ప్రాంతంలో ఇంకా తప్పనిసరి డోలీ మోతలు ,స్వచ్ఛ మైన త్రాగు నీరు లేని గ్రామాలు కోకొల్లలు అన్నారు. విద్య ,వైద్యం అందని ద్రాక్ష గానే మిగిలిందని సమస్యలు పరిష్కరించాలంటే ఎర్రజెండా పోరాటం తోనే సాధ్యం అని నాటి శ్రీకాకుళ సాయుధ రైతాంగ పోరాటం ఫలితంగా నేడు ఏజెన్సీ ప్రాంతంలో అభివృద్ధి ,సంక్షేమ పథకాలు అని గుర్తు చేశారు.

# మళ్లీ తెరమీదకు ఫోన్లపై నిఘా

iPhone

ప్రత్యేక ప్రతినిధి
(శిరీష, విశాఖ సమాచారమ్):

అధికార పక్షాల చెవులు ఎప్పుడూ ప్రతిపక్ష నాయకుల లేదా వృత్తి ధర్మాన్ని సవ్యంగా నిర్వర్తించే పత్రికా రచయితల, సామాజిక కార్యకర్తల గోడలకే అతుక్కుపోయి ఉంటాయేమో. మరోసారి కొందరు ప్రతిపక్ష నాయకుల, పత్రికా రచయితల ఫోన్లను దొంగ చాటుగా వింటున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇలా దొంగ చాటుగా వింటున్నది, వారి ఫోన్ల మీద నిఘా పెడ్తున్నది స్పష్టంగా తెలియకపోయినా ప్రభుత్వదన్ను ఉన్నవారు మీ ఐఫోన్లమీద దాడిచేసే అవకాశం ఉందని ఐఫోన్లు తయారు చేసే ఆపిల్ సంస్థ స్వయంగా హెచ్చరించింది. అయితే ఫోన్లమీద దాడులు ఐఫోన్లు వాడగలిగిన వారికే పరిమితం అయినట్టున్నాయి. కాంగ్రెస్ నాయకుడు శశిథరూర్, తృణమూల్ నాయకురాలు మహువా మొయిత్రా, ఆమ్ ఆద్మీ పార్టీ నాయకుడు రాఘవ చడ్డా, రాజ్యసభలో శివసేన సభ్యురాలు ప్రియాంక చతుర్వేది, ది వైర్ వార్తాసంస్థ వ్యవస్థాపక సంపాదకుడు సిద్ధార్థ వరద రాజన్ లాంటి పత్రికా రచయితల ఐఫోన్లమీద కూడా నిఘా పెట్టారట. నిఘాకు గురైన 20 మంది ఈ విషయం స్వయంగా వెల్లడించారు. ఈ నిఘాకు సోమవారం రాత్రి పదకొండు గంటల 45 నిముషాలకు జరిగిందట. అందరి ఫోన్లమీద అదే సమయంలో నిఘా పెట్టినట్టుంది. తమ ఫోన్లు దాడికి గురవుతున్నాయని ఫిర్యాదులు వచ్చిన తరవాత కేంద్ర ఐ.టి. శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ ఫోన్ల మీద దాడి జరిగిందన్న వారి ఆరోపణను ఖండించారు. కానీ తమ ఫోన్లమీద దాడి జరిగిందంటున్న వారందరూ తమకు వచ్చిన హెచ్చరిక సందేశాల స్క్రీన్ షాట్లను ఇతరులకు పంపించారు కనక కేంద్రమంత్రి ఈ విషయమై దర్యాప్తు చేయిస్తామని హామీ ఇచ్చారు. ఇలాంటి సందేశాలు 150 దేశాల వారికి అందాయని కూడా ఆయన తెలియజేశారు. అవి బూటకపు హెచ్చరికలు కూడా కావచ్చునంటున్నారు. ఆపిల్ సంస్థ ఆరోపిస్తున్నట్టుగా ఫోన్లమీద నిఘా కేంద్రప్రభుత్వ పనుపుననే జరుగుతున్నట్టే అయితే ప్రభుత్వ ఆదేశం ప్రకారం జరిగే దర్యాప్తులోనూ పెద్దగా తేలేది ఏమీ ఉండకపోవచ్చు. కేంద్ర ప్రభుత్వం కొందరి ఫోన్లమీద దొంగ నిఘా చేస్తోందన్న వాదన పూర్తిగా నిరాధారమైందని బీజేపీ ఐ.టి. విభాగం అధినేత అమిత్ మాల్వియా ప్రభుత్వ వాదనను వెనకేసుకొస్తున్నారు. అధికార పక్ష ఖండనలు ఎలాఉన్నా ప్రతిపక్షాలు తమ లోపాలను ఎత్తిచూపే పత్రికా రచయితల ఫోన్లమీద నిఘాపెట్టి ఉంచడం కొత్తేమీ కాదు. ఇంత సాంకేతిక పరిజ్ఞానం, స్మార్టు ఫోన్లులేని సమయంలో కూడా ప్రతిపక్ష నాయకుల ఫోన్లమీద నిఘా పెడ్తున్నారన్న ఆరోపణ ఎదుర్కొన్న అప్పటి కర్నాటక ముఖ్యమంత్రి రామకృష్ణ హెగ్డే రాజీనామా చేశారు.

"మీరు చేస్తున్న పని, మీ వ్యక్తిత్వం ఇలా మీ ఫోన్ మీద నిఘా పెట్టడానికి కారణం అయి ఉండవచ్చు"నని అపుల్ సంస్థ తెలియజేసింది. ఒకవేళ ఎవరి ఫోన్ మీదనైనా నిఘాపెడ్తే ఆ పనిచేసేవారు ఆ ఫోన్ ద్వారా జరిగే సంభాషణలను వినొచ్చు. ఆ ఫోన్లో ఉన్న చిత్రాలను, ఇతర సమాచారాన్ని చూడొచ్చు. లేదా ఆ ఫోన్ వాడుతున్న వారికి తెలియకుండానే ఆ నిర్దిష్ట ఫోన్‌ను తమ ప్రయోజనాలకోసం వాడుకోనూవచ్చు. ప్రతిపక్ష నాయకులకు ఇతరులకు వచ్చిన హెచ్చరికలు ప్రభుత్వ పనుపున కొందరి ఫోన్లపై నిఘా పెట్టేవారి నుంచే వచ్చాయని తాము చెప్పడంలేదని కూడా ఆపిల్ సంస్థ చెప్తోంది. అయితే ప్రభుత్వ తరపున ఇతరుల ఫోన్ల మీద నిఘా పెడ్తున్న వారికి అపారమైన నిధులు, అధునాతన సాంకేతికత అందుబాటులో ఉంటాయి. ఈ మొత్తం విధానం కొంత కాలంగా క్రమపరిణామానికి గురై ఉంటుందని ఆపుల్ అభిప్రాయపడిరది. ఎవరు, ఎక్కడినుంచి ఫోన్లమీద దాడిచేస్తున్నారో తెలుసుకోవాలంటే సవ్యంగాలేని, అసంపూర్ణంగా ఉండే సంకేతాలమీద ఆధారపడి సమాచారం తెలుసుకోవలసి వస్తుంది. ఐఫోన్లను ఆపుల్ సంస్థ తయారు చేస్తుంది. ఈ ఫోన్లు కొద్దిగా ఖరీదైనవే అయినప్పటికీ కాస్త కలిగినవారు ఎక్కువగా ఐఫోన్లే వాడతారు. సైబర్ నేరాలకు పాలపడే వారి కన్నా ప్రభుత్వదన్నుతో ఫోన్లమీద నిఘాపెట్టేవారికి అపూర్వమైన వనరులు అందుబాటులో ఉంటాయి. ఆ వనరులను వినియోగించుకుని నిర్దిష్టమైన వ్యక్తులమీద పెట్టినట్టున్నా పసిగట్టడం కష్టతరం అవుతుంది. ప్రభుత్వ దన్నుతో జరిగే ఈ పని చాలా సంక్లిష్టమైంది, లక్షలాది రూపాయలు వెచ్చించి కొద్దికాలం మాత్రమే పనిచేయగలిగిన సాంకేతిక నైపుణ్యాన్ని, సామర్థ్యాన్ని రూపొందించాల్సి ఉంటుంది. అయితే ఈ దాడి కొద్దిమంది మీద మాత్రమే జరగొచ్చు. ఎవరిమీద ఎంతకాలం నిఘా పెట్టారు అన్నది ఇక్కడ ప్రధానంకాదు కాని ఇజ్రాయిల్‌లో తయారైన "పెగాసస్" సమాచారాన్ని భారత ప్రభుత్వం దిగుమతి చేసుకుంది అన్న ఆరోపణలు వినిపించి చాలాకాలమే అయింది. ఈ వ్యవహారం గతంలోనే సుప్రీంకోర్టు కెక్కింది. కాని అప్పుడు అత్యున్నత న్యాయస్థానం ప్రభుత్వానికి అనుకూలమైనరీతిలో వ్యవహరించి ఇందులో తాము జోక్యం చేసుకోనవసరంలేదని చెప్పింది. ఇంతకన్నా తీవ్రమైన రఫేల్ యుద్ధ విమానాల కొనుగోలులో అవినీతి ఉందన్న ఆరోపణలు సుప్రీం పరిశీలనకు వెళ్లినప్పుడు ఇది దేశ భద్రతకు సంబంధించిన అంశం కనక తాము సమాచారం వెల్లడిరచలేమనిచెప్తే సుప్రీంకోర్టు ఆ వాదనను ఆమోదించింది. అందువల్ల అసలు విషయం బయట పడలేదు. ప్రభుత్వాన్ని తప్పుపట్టడానికి, దెప్పి పొడవడానికి ఏ అంశమూ దొరకనప్పుడు ప్రతిపక్షాలు ఇలాంటి ఆరోపణలు చేస్తూ ఉంటాయని కూడా అశ్వినీ వైష్ణవ్ వ్యాఖ్యానించారు. మోదీ నాయకత్వంలో కొనసాగుతున్న అభివృద్ధినుంచి జనందృష్టి మళ్లించాలనుకున్నప్పుడు ప్రతిపక్షాలు ఇలాంటి అంశాలనే ప్రస్తావించడం మామూలేనని అశ్వినీ వైష్ణవ్ అన్నారు. పెగాసస్ మీద సుప్రీంకోర్టు పర్యవేక్షణలో దర్యాప్తు జరిపిస్తే చివరకు ఆరోపణలు రుజువు కాలేదని అందువల్ల ఇది అసత్యాలను ప్రచారంలో పెట్టే ప్రయత్నమేనని సదరు మంత్రి చెప్పారు. ఆపిల్ సంస్థ ప్రభుత్వ పనుపున కొందరి ఫోన్లపై నిఘా ఉందని చెప్తోంది కనక ఆ సంస్థ దృష్టిలో ప్రభుత్వ పనుపున అనే మాటలకు అర్థం ఏమిటో ఆ సంస్థనే అడుగుతామని కూడా ఆయన చెప్పారు. ఒక ఆరోపణ వచ్చినప్పుడు నిష్పాక్షికంగా దర్యాప్తు జరిపించడం అధికారంలో ఉన్నవారికి ఎటూ ఇష్టం ఉండదు. విషయం చేయి దాటిపోకుండా చూడడానికి విచారణ చేయిస్తామని చెప్పూనే ప్రభుత్వ వైఖరేమిటో గట్టిగానే చెప్తున్నప్పుడు దర్యాప్తు ఎంత నిష్పాక్షికంగా జరుగుతుందో ఊహించుకోవచ్చు.

## కన్నుల పండువగా అయ్యప్ప స్వామికి అభిషేకాలు



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** స్థానిక గవరపాలెం శ్రీ గౌరీ రైతు సంఘ అయ్యప్ప ఆశ్రమం లో బుధవారం శ్రీ కృష్ణ మందిరం ఆవరణలో అయ్యప్ప స్వామికి వివిధ ఫలాల రసాలతో గంధం సుగంధాలతో అంగరంగ వైభవంగా అభిషేకాలు జరిగాయి. ఆశ్రమ గురుస్వామి కొణతాల పూర్ణచంద్రరావు ఆధ్వర్యంలో అయ్యప్ప స్వాముల శరణు ఘోషతో ఈ ప్రాంతమంతా మారుమోగింది. ఈ సంవత్సరం కన్నె స్వాములు పూజా విధానం, దీక్ష అర్థమయ్యే రీతిలో సుమారు 18 మంది గురుస్వాముల పర్యవేక్షణలో ప్రధాన గురుస్వాములు, మల్ల నరసింగరావు పర్యవేక్షణలో 41 రోజు దీక్ష కాలంలో భారీ పూజల ఏర్పాట్లు ప్రారంభమయ్యాయి. కాండ్రేగుల సీతారాం బాబ్జి (దాసు), పీలా రాముడు, మల్ల సురేంద్ర, మల్ల సూరిబాబు, పలువురు గురుస్వాముల అయ్యప్ప గీతాలను ఆలపించారు. కార్యక్రమంలో పీలా శ్యామ్ గణేష్, కోలపర్తి కన్నబాబు, కొణతాల పాండురంగ, కాండ్రేగుల నూకరాజు, కొణతాల అప్పలనాయుడు, కొణతాల వాసు, జగ్గారావు నాయుడు, కొణతాల జయబాబు, దంతులూరి కళ్యాణ్ చక్రవర్తి, తదితరులు పాల్గొన్నారు.

## పొట్టి శ్రీరాములు చిత్ర పటానికి నివాళులు



**భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్):** తగరపువలస అంబేడ్కర్ కూడలి వద్ద 1వ వార్డ్ జనసేన తెలుగుదేశం పార్టీ నాయకుల ఆధ్వర్యంలో పొట్టి శ్రీరాములు చిత్ర పటానికి నివాళులు అర్పించి రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ విగ్రహానికి ఉమ్మడి పార్టీ నాయకులు పూలమాలలు వేసి మహానుభావుల ప్రాణ త్యాగానికి ప్రతీక ఈ ఆంధ్ర రాష్ట్ర ఏర్పాటు అని జనసేన నాయకులు నక్కా శ్రీధర్ తెలిపారు.

1వ వార్డు తెలుగుదేశం అధ్యక్షులు తమ్మిన సూరిబాబు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని ప్రస్తుత అధికార పార్టీ కక్ష పూరిత రాజకీయాలు చేస్తూ అధోగతిపాలు చేస్తుందన్నారు.

ఈ కార్యక్రమంలో ఉమ్మడి పార్టీల నాయకులు నవిరి.రాజు,పిట్టా సురేష్,గుడివాడ.కిరణ్, సదానంద్, శ్రీకాంత్, నరవ రామారావు, దేవుళ్ళు, స్వరాజ్,సుబ్బారావు, నీలపు శంకర్, ఆకుల.శివ, వెంకటేశ్, పి.అప్పలరాజు, వెంకట్, లోవరాజు, హేమంత్, రాజు, వినయ్ మరియు ఉమ్మడి పార్టీల కార్యకర్తలు పాల్గొన్నారు.

## పొట్టి శ్రీరాములు కృషి భవిష్యత్ తరాలకు స్ఫూర్తి

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఆంధ్రప్రదేశ్ అవతరణకు అమరజీవి పొట్టి శ్రీరాములు చేసిన కృషి తరతరాలకు స్ఫూర్తిదాయకమని నకర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి అన్నారు. ఆంధ్రప్రదేశ్ అవతరణ దినోత్సవం సందర్భంగా బుధవారం ఎండాడ లా కాలేజీ రోడ్డు లో గల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పార్టీ విశాఖ జిల్లా అధ్యక్షులు కోలా గురువులు ఆధ్వర్యంలో అమరజీవి పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అవతరణ కోసం పొట్టి శ్రీరాములు చేసిన పోరాటాలను గుర్తు చేశారు. తెలుగు జాతి కోసం ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు కావాలని ఆయన ప్రాణత్యాగం చేసిన మహనీయులని మేయర్ కొనియాడారు. ఈ కార్యక్రమంలో శాసనమండలి సభ్యులు వంశీకృష్ణ శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ జియ్యని శ్రీధర్, రాష్ట్ర అదనపు కార్యదర్శి జి రవి రెడ్డి, నడింపల్లి కృష్ణంరాజు, ఫిషరీస్ కార్పొరేషన్.

## రాష్ట్ర అభివృద్ధికి చిత్తశుద్ధితో పనిచేయాలి



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** రాష్ట్రాన్ని అన్ని రంగాలలో ముందుకు తీసుకెళ్లే విధంగా జిల్లా అభివృద్ధికి అధికారులందరూ చిత్తశుద్ధితో పనిచేయాలని జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి పిలుపునిచ్చారు. బుధవారం ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పొట్టి శ్రీరాములు చిత్రపటానికి జ్యోతి ప్రజ్వలన చేసి పూలమాల వేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అనకాపల్లి జిల్లా ఏర్పాటు అయిన తరువాత అభివృద్ధి పథంలో పయనిస్తున్నదని, జిల్లాలో అనేక సమస్యలను పరిష్కరిస్తున్నామని తెలిపారు. జిల్లా అధికారులందరూ తమ శాఖకు సంబంధించిన విషయాలలో ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలను అర్హులందరికీ అందేటట్లు తీసుకోవాలన్నారు. విధి నిర్వహణలో రాష్ట్రానికి కృతజ్ఞతతో ఆత్మసాక్షిగా నిజాయితీగా పనిచేయాలన్నారు. జిల్లాలో అందరికీ ఆరోగ్యం, ఆర్జన, విద్య, ఆర్థిక ఆసరా, అందజేస్తూ రాష్ట్ర, జిల్లా సమగ్ర అభివృద్ధికి తగినట్లుగా అన్ని శాఖల అధికారులు కృషి చేయాలన్నారు. రాజ్యాంగం మనకు కల్పించిన అవకాశాలను సద్వినియోగ పరచాలన్నారు. ముఖ్య ప్రణాళిక అధికారి జి.రామారావు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఏ హేమంత్ ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం నుండి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏర్పడే వరకు జరిగిన ఉద్యమాలను గూర్చి వివరించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొని పొట్టి శ్రీరాములు కు పూలమాలలు వేశారు.

## న్యాయం గెలిచింది ... బాబుకు బెయిల్ వచ్చింది

### తెదేపా అరకు పార్లమెంట్ కార్యనిర్వాహక కార్యదర్శి జ్ఞానేశ్వరి



**చింతపల్లి, (విశాఖ సమాచారమ్):** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి, ప్రతిపక్ష నేత నారా చంద్రబాబునాయుడుకు మధ్యంతర బెయిల్ రావడం న్యాయానికి సంకేతమని ఆ పార్టీ అరకు పార్లమెంటు కార్యనిర్వాహక కార్యదర్శి చల్లంగి జ్ఞానేశ్వరి అన్నారు. చంద్రబాబు నాయుడు విడుదలను పురస్కరించుకొని ఆ పార్టీ మండల అధ్యక్షుడు కిలో పూర్ణచంద్రరావు ఆధ్వర్యంలో తెదేపా, జనసేన పార్టీల నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో కలసి బాణాసంచా వెలిగించి, స్వీట్లు తినిపించుకుని సంబరాలు చేసుకున్నారు. అనంతరం పాత బస్టాండు నుండి హనుమాన్ కూడలి వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నిజం గెలిచి మధ్యంతర బెయిల్ లభించి చంద్రబాబు బయటకు రావడం సంతోషకరమన్నారు. వైకాపా ప్రభుత్వం ప్రతిపక్షాల గొంతు నొక్కే ఉద్దేశంతో నిరాధారమైన ఆరోపణలతో ప్రతిపక్ష నేతను ఇన్ని రోజులు ఇబ్బంది పెట్టడం అధికార దర్పమేనని, అహంకార పూరిత జగనాసురుడికి రాబోవు సార్వత్రిక ఎన్నికలలో ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని చెప్పారు ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు చల్లంగి లక్ష్మణరావు, పెదిరెడ్ల బేతాళుడు, లక్కోజు నాగభూషణం, వీరబాబు, సేవ ఈశ్వరమ్మ, నూకరత్నం, ఆనందరావు, రాము, సోమేశ్వరరావు, ఉమర్, రమణ అధిక సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గుల్లల పాలెంలో మహిళల కోసం సామాజిక భవన నిర్మాణ శంకుస్థాపన




**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** బుధవారం ఉదయం గుల్లలపాలెం, శ్రీహరిపురం వద్ద పేరం గ్రూపు సంస్థ అందించిన సహకారంతో ఆసరా చారిటబుల్ సొసైటీ సమన్వయంతో మహిళల కోసం సామాజిక భవన నిర్మాణ శంకుస్థాపన జరిగింది. గ్రామ పెద్దలు పలపాల రఘు, సుజాత దంపతులు, ఆసరా చారిటబుల్ సొసైటీ ఈ. సి. మెంబరు బోణి శ్రీనాథ్, వైజాగ్ చిల్డ్రన్స్ క్లబ్ ఫౌండర్ డా. కొర్రెడ్ల రమాప్రభ చేతుల మీదుగా శంకుస్థాపన చేశారు. అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) గత ఎన్నో సంవత్సరాల నుంచి నిర్వహిస్తున్న సామాజిక భవనం శిథిలావస్థలో పడి పోవడంతో గత నాలుగు సంవత్స రాల నుంచి వినియోగంలో లేదు. మహిళలకు అవసరమైన శిక్షణ కార్యక్రమాలు, సమావేశాలు నిర్వహణ, పిల్లల కోసం నిర్వహిస్తున్న అనేక కార్యక్రమాలకు ఆటంకం కలిగింది. దీనికోసం ఈ భవన నిర్మాణానికి ముందుకు వచ్చి సహకారం అందించిన పేరం గ్రూపు సంస్థకి, ఆసరాకి గ్రామస్తులు ధన్యవాదాలు తెలియజేశారు. 3 సం,, ల క్రితం ఇక్కడ ఆసరా చారిటబుల్ సొసైటీ ద్వారా ఇక్కడ టైలరింగ్ సెంటరు ఏర్పాటు చేయడం జరిగింది, వందలాది మంది యువతులు నేర్చుకున్నారని మమత తెలియజేశారు. ఈ సంస్థ ద్వారా రూ. 4 లక్షల విలువైన మెటీరియల్స్ ఇవ్వగా మిగిలిన కార్యక్రమాలన్నీ గ్రామస్తులు, మహిళలు శ్రమదానంతోను, ఆర్థిక తోడ్పడుతో పూర్తి చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ సభ్యులు పలపాల వర్మ, బర్రి మురళి, అంగ కనకలరావు, కర్రి కనకరాజు దంపతులు, తెప్పల నరసింగ రావు పాల్గొన్నారు. సహకారం అందించిన దాతలకు అందరూ కూడా ధన్యవాదాలు తెలియజేశారు ఈ భవనం మహిళలు పిల్లలు వృద్ధులు కి ఎంతగానో ఉపయోగపడుతుందని దీని ద్వారా అనేక రకాల సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని నిర్వాహకులు తెలియజేశారు. స్థానిక ఐద్వా కమిటీ అధ్యక్షులు జి. మమత, ఎం. నిర్మల, వరలక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహించబడింది. పెద్ద ఎత్తున మహిళలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## అనకాపల్లి మార్కెట్ కమిటీ ఖ్యాతిని పెంచాలి

**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** అనకాపల్లి బెల్లం మార్కెట్ ఖ్యాతిని మరింతగా పెంచాలని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ ఆకాంక్షించారు. మార్కెట్ కమిటీ చైర్మన్ గా గొల్లవిల్లి శ్రీనివాసరావు బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా మార్కెట్ యార్డ్ ఆవరణలో జరిగిన సభలో మంత్రి అమర్నాథ్ మాట్లాడుతూ దేశంలోనే అతిపెద్ద మార్కెట్ యార్డులలో అనకాపల్లి మార్కెట్ యార్డు రెండవ స్థానంలో ఉందని చెప్పారు. గతంలో 40 నుంచి 50 లక్షల బెల్లం దిమ్మలను మార్కెటింగ్ చేసే పరిస్థితులు ఉండేవని, అయితే చెరుకు దిగుబడి తగ్గిపోవడంతో బెల్లం వ్యాపారం తగ్గుముఖం పట్టిందని ఆవేదన వ్యక్తం చేశారు. దేశవ్యాప్తంగా చెరుకు దిగుబడి తగ్గిపోవడం వలన బెల్లం వ్యాపారం ఆందోళనకరంగా మారిందని అన్నారు.

కాగా గొల్లవిల్లి శ్రీనివాసరావు చాలాకాలంగా పార్టీని నమ్ముకుని జగన్మోహన్ రెడ్డితో కలిసి ప్రయాణం చేశారని, పార్టీ కష్టనష్టాలను కూడా ఆయన చవి చూశారని మంత్రి అమర్నాథ్ చెప్పారు. అనకాపల్లి నియోజకవర్గంలో వైసిపి విజయకేతనం ఎగురవేయడానికి గొల్లవిల్లి ఎంతగానో కృషి చేశారని, అందుకు గుర్తింపుగా పార్టీ అధిష్టానం శ్రీనివాసరావుకు ఈ బాధ్యతలు అప్పగించిందని అన్నారు. కసింకోట మండలంలో పార్టీ బలోపేతానికి శ్రీనివాసరావు చేసిన సేవలు మరువలేనివని అన్నారు. పార్టీ కోసం కష్టపడే వారికి అధిష్టానం సముచిత స్థానం కల్పిస్తుంది అని అమర్నాథ్ అన్నారు. మార్కెట్ యార్డ్



ను నమ్ముకుని ఉన్న కళాసిలు, కొలగార్లకు ప్రభుత్వం అండగా ఉంటుందని మంత్రి అమర్నాథ్ భరోసా ఇచ్చారు.

ఈ సమావేశానికి అధ్యక్షత వహించిన పట్టణ పార్టీ అధ్యక్షుడు జానకిరామరాజు మాట్లాడుతూ పార్టీ జెండా మోసిన వారిని పార్టీ ఎప్పుడూ గుర్తుపెట్టుకుంటుందని అన్నారు. గుడివాడ కుటుంబీకులు ఈ ప్రాంతానికి చేసిన మేలును ప్రజలు ఎప్పటికీ గుర్తుంచుకోవాలని కోరారు.

అనకాపల్లి ఎంపీ బీసెట్టి వెంకట సత్యవతి మాట్లాడుతూ అనకాపల్లి బెల్లం మార్కెట్ మరింత అభివృద్ధి చెందేందుకు కొత్త చైర్మన్ కృషి చేయాలని అన్నారు. మార్కెట్ యార్డులో సమస్యలు పరిష్కరించడంతోపాటు, ఇక్కడ ఉన్నవారికి ఉపాధి కల్పించేందుకు కూడా చర్యలు తీసుకుంటామని చెప్పారు.

పార్టీ జిల్లా అధ్యక్షుడు ప్రసాద్ మాట్లాడుతూ పార్టీ కోసం కష్టపడి పనిచేసిన ప్రతి ఒక్కరిని మంత్రి అమర్నాథ్ గుర్తుంచుకొని వారికి వివిధ పదవులు ఇచ్చారని అన్నారు. మంత్రి అమర్నాథ్ వచ్చే ఎన్నికల్లో విజయం సాధించేందుకు మనమంతా సైనికులుగా పని చేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ఇన్ ల్యాండ్ వాటర్ వేస్ అథారిటీ చైర్మన్ దంతులూరి దిలీప్ కుమార్ మాట్లాడుతూ చారిత్రాత్మకమైన అనకాపల్లి మార్కెట్ యార్డు చైర్మన్ గా బాధ్యతలు చేపట్టిన గొల్లవిల్లి శ్రీనివాసరావు యార్డు అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. అనకాపల్లి నియోజకవర్గంలో మౌలిక సదుపాయాలు కల్పించే విషయంలో మంత్రి అమర్నాథ్ చూపిన చొరవ మరి ఎవరు చూపలేకపోయారని అన్నారు. ముఖ్యమంత్రికి అత్యంత సన్నిహితుడైన మంత్రి అమర్నాథ్ వీలైనంతవరకు అందర్నీ ఆదరించారు తప్ప, ఏ ఒక్కరికి అపకారం చేయలేదని అన్నారు. జగన్ జెండా, అమర్ అండలో ఉన్నందుకే మనకు ఈ గౌరవం లభిస్తోందని దిలీప్ కుమార్ అన్నారు.

మార్కెట్ కమిటీ చైర్మన్ గొల్లవిల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ తనకు ఈ పదవి కల్పించిన మంత్రి అమర్నాథ్కు తను జీవితాంతం రుణపడి ఉంటాను అని అన్నారు. ఆయన తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయనని, అతనికి చెడ్డ పేరు తీసుకువచ్చే పనులు చేయనని చెప్పారు. కష్టపడి పనిచేసిన వారికి పదవులు లభిస్తాయి అని చెప్పడానికి తానే ఒక ఉదాహరణ అని గొల్లవిల్లి అన్నారు.

## నూకాంబికను దర్శించుకున్న జబర్దస్త్ కళాకారులు



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** జబర్దస్త్ కళాకారులు మోహన్, హరి జిల్లాలో జరిగిన ఒక ఈవెంట్లో పాల్గొనేందుకు వచ్చిన సందర్భంగా అనకాపల్లి శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారిని, శ్రీ నూకంబిక అమ్మవారిని దర్శించుకున్నారు. అలాగే దిబ్బ వీధిలో ఉన్న నాగేంద్ర స్వామి ఆలయానికి వచ్చిన సందర్భంలో ఆలయ చైర్మన్ బొడ్డేడ రోషన్, సీతారామ దేవస్థానం చైర్మన్ దాడి భాస్కరరావు, వీధి పెద్దలు ఎల్లపు సత్యనారాయణ ఎల్లపు గోవిందా జబర్దస్త్ కళాకారులను శాలువలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కాండ్రేగుల సాంబ, మద్దాల క్రాంతికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్య సురక్ష ద్వారా రోగులకు సక్రమంగా వైద్య సేవలు



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** జగనన్న ఆరోగ్య సురక్ష పథకం కింద రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న వైద్య శిబిరాలలో రోగులందరికి సక్రమంగా వైద్య సేవలు అందుతున్నాయని అనకాపల్లి వైకాపా పార్లమెంటరీ పరిశీలకులు దాడి రత్నాకర్ అన్నారు. పట్టణంలోని గవరపాలెం అరుంధతి నగర్ యు.పి.హెచ్.సి.లో 20వ సచివాలయం పరిధిలో గల పల్లపు వీధి తదితర ప్రాంతాలవారికి బుధవారం జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం 80వ వార్డు కార్పొరేటర్ కొణతాల నీలిమా భాస్కర్ ఆధ్వర్యంలో జరిగింది. అనకాపల్లి వైకాపా పార్లమెంటరీ పరిశీలకులు రత్నాకర్ పాల్గొని వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ పథకం కింద ప్రభుత్వం ఇంతవరకు 11 వేలకు పైగా ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలు నిర్వహించిందని చెప్పారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు 8 వ వార్డు కార్పొరేటర్ కొణతల నిర్మా భాస్కర్, పీలా శ్యామ్, దాడి ఈశ్వరరావు, శిల్ప శెట్టి బాబి, కోరుమిల్లి ఆరుద్ర, సూరి శెట్టి శివాజీ, కాండ్రేగుల సాంబశివరావు, పి ఎస్ కే నాయుడు, పాలిమేర శివ అప్పారావు, తదితరులు పాల్గొన్నారు.

## పొట్టి శ్రీరాములు కృషి భవిష్యత్ తరాలకు స్ఫూర్తి



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** నగర పోలీస్ కమిషనరేట్ నందు అమరజీవి పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించిన నగర పోలీస్ కమిషనర్ డా.ఏ.రవి శంకర్, ఐ.పీ.ఎస్., ప్రత్యేక రాష్ట్రము కొరకు 56 రోజులు నిరాటంకంగా దీక్ష చేసిన మహనీయుడు అమరజీవి, ఆంధ్రరాష్ట్రం కోసం తనను తాను బలిదానం చేసుకున్న గొప్ప త్యాగమూర్తి. అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు చేసిన కృషి, దీక్ష ఫలితమే ఈ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏర్పడింది , భాషాప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు ఆయన చేసిన సేవలు చిరస్మరణీయం. ఈ కార్యక్రమంలో డి.సి.పి-01(ఎల్&ఓ) శ్రీ కే.శ్రీనివాసరావు, ఐ.పీ.ఎస్.,, డి.సీ.పి-02(ఎల్& ఓ) కే.ఆనంద రెడ్డి, డి.సి.పి(క్రైమ్స్) జి. నాగన్న , ఎ.డి.సి.పి లు, ఎ.సి.పి లు, ఏ.ఓ, డిపో సిబ్బంది, ఆర్మడ్ రిజర్వ్ ఎ.డి.సి.పి, ఎ.సి.పి లు, ఆర్.ఐ లూ, పి.ఆర్.ఓ ఇతర పోలీసు అధికారులూ, సిబ్బంది పాల్గొన్నారు.

## ఎంఎంకె టీ & టిఫిన్ షాప్ ప్రారంభోత్సవం




**భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్):** తగరపువలస రాములమ్మ థియేటర్ రోడ్డు ఐసిఐసి ఏటీఎం ప్రక్కన సిజర్స్ సెలూన్ ఎదురుగ ఎంఎంకె టీ & టిఫిన్స్ షాపు అధినేత చోడు వినోద్ ఆహ్వానం మేరకు మణికంత స్వీట్స్ అధినేత ఆదిమూలం నాగరాజు రిబ్బను కటింగ్ చేయగా డిసిఆర్ ఎలాక్ట్రానిక్స్ అధినేత దుర్గా శేఖర్ మొదటి కొనుగోలు చేశారు ఈ కార్యక్రమంలో వెంపాడ వెల్ఫేర్ సొసైటి అధ్యక్షులు వెంపాడ శ్రీనివాసరెడ్డి టిడిపి యూత్ లీడర్ గర్రె సదానంద మరియు ఇతర స్నేహితులు పాల్గొన్నారు.

క్లాసిఫైడ్స్ ప్రకటనల కొరకు సంప్రదించండి
8008767633, 7981904385




# ఘనంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు త్యాగ నిరతి మరువలేనిదని జిల్లా కలెక్టర్ డా.ఏ. మల్లిఖార్జున కొనియాడారు. బుధవారం ఉదయం కలెక్టర్ కార్యాలయ ఆవరణలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి.

ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్య అతిధిగా పాల్గొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. అనంతరం సమావేశ మందిరంలో జ్యోతి ప్రజ్వలన గావించి అమరజీవి పొట్టి శ్రీరాములు, తెలుగు తల్లి చిత్రపటాలకు పూలమాలలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తెలుగు ప్రజల ఆత్మగౌరవం కోసం ప్రాణత్యాగం చేసి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని సాధించిన మహాపురుషుడు అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు అని కొనియాడారు.ఆంధ్రులకు ప్రత్యేక రాష్ట్రం కావాలని 58 రోజుల పాటు నిరా హార దీక్ష చేసి దేశంలోనే తొలి భాషా ప్రయుక్త రాష్ట్రంగా 1956 నవంబర్ 1న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంగా సాధించిన మహానుభావుడని అన్నారు. భావితరాల వారికి స్వేచ్ఛాయుత, ప్రశాంత జీవనం అందించడమే లక్ష్యంగా ముందుకు సాగి అహర్నిశలు శ్రమించి ప్రాణత్యాగం చేసిన మహనీయునికి నిండు మనసుతో నివాళులు అర్పిస్తున్నట్లు చెప్పారు. అటువంటి మహనీయుని గుర్తుచేసుకొని వారి స్ఫూర్తితో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. తదుపరి పలు కారణాలతో 2014 జూన్ 2వ తేదీన ఆంధ్రప్రదేశ్ నుండి తెలంగాణ రాష్ట్రం విడిపోయిందని తెలిపారు. నూతన రాష్ట్రంలో ఎన్నోరకాల మార్పులు, సంస్కరణలు చోటు చేసుకోగా, 26 జిల్లాలతో పునర్వ్యవస్థీకరణ జరిగిందని, అందులో భాగంగా జిల్లాకు ఉజ్వల భవిష్యత్తు ఉందని కలెక్టర్ ఆశాభావం వ్యక్తం చేశారు. తొలుత విద్యార్థులు మా తెలుగు తల్లికి.. మల్లెపూదండ గీతాన్ని ఆలపించారు.

శాసనమండలి సభ్యులు పి.రవీంద్రబాబు అందరికీ రాష్ట్ర అవతరణ శుభాకాంక్షలు తెలిపారు.1956 సం.లో తొలి భాషా ప్రయుక్త రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ అవతరించిందని గుర్తుచేశారు. ఆంధ్రప్రదేశ్ తో పాటు మరో ఆరు రాష్ట్రాలు కూడా విభజించబడ్డాయని గుర్తుచేశారు.

నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి మాట్లాడుతూ ఉమ్మడి మద్రాసులో ప్రత్యేక భాషా ప్రయుక్త రాష్ట్రం కావాలని ఎంతోమంది ప్రాణత్యాగం చేసారని, వారిలో ప్రముఖులు అమరజీవి పొట్టి శ్రీరాములు అని, వారి ఆశయ సాధనలో ప్రతి ఒక్కరూ నడవాలని పిలుపునిచ్చారు. ప్రత్యేక రాష్ట్రం సాధించేందుకు 58 రోజులపాటు ఆమరణ నిరాహార దీక్ష చేపట్టి ప్రాణత్యాగానికి పూనుకున్న ఏకైక వ్యక్తి పొట్టి శ్రీరాములు అన్నారు. ఆయన రాష్ట్ర సాధనకే కాకుండా క్విట్ ఇండియా, ఉప్పు సత్యాగ్రహం వంటి వాటిలో కూడా పాల్గొన్న సంగతిని ఆమె గుర్తుచేసారు. అటువంటి మహానుభావులను స్మరించుకుంటూ, వారి త్యాగాలుగా గుర్తుగా నెల్లూరు జిల్లాకు నెల్లూరు పొట్టిశ్రీరాములు జిల్లాగా రాష్ట్ర ముఖ్యమంత్రి నామకరణం చేసారని చెప్పారు.

సంయుక్త కలెక్టర్ కె.ఎస్.విశ్వనాథన్ మాట్లాడుతూ పొట్టి శ్రీరాములు ఆమరణ దీక్ష వలన తొలి భాషా ప్రయుక్త రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ ఏర్పడిందని, ఆయన త్యాగాలను మరువలేనివన్నారు. ఆయన ఆశయాలను ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగుదామన్నారు.

డిసిసిబి ఛైర్మన్ కోలా గురువులు మాట్లాడుతూ ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం ప్రాణత్యాగాలను చేసిన వ్యక్తి పొట్టి శ్రీరాములు అని అన్నారు.

ఈ కార్యక్రమంలో నగరాల కార్పొరేషన్ ఛైర్ పర్సన్ పిల్లా సుజాత, ఐసిడిఎస్ ప్రాంతీయ ఛైర్ పర్సన్ మంతెన మాధవి, జిల్లా రెవెన్యూ అధికారి కె.మోహన్ కుమార్, ఫుడ్ కమీషన్ మెంబర్ బి.కాంతారావు, సమాచార పౌర సంబంధాల శాఖ ప్రాంతీయ సంయుక్త సంచాలకులు వి.మణిరామ్, జిల్లా అధికారులు, అధిక సంఖ్యలో ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# యుపిఎస్సి పోటీ పరీక్షకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు

## జిల్లాలో హాజరుకానున్న 926 మంది అభ్యర్థులు

## జిల్లా రెవెన్యూ అధికారి కె.మోహన్ కుమార్



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** యూపీఎస్సీ నిర్వహించబోతున్న పోటీ పరీక్షకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా రెవెన్యూ అధికారి కె.మోహన్ కుమార్ అధికారులను ఆదేశించారు. బుధవారం ఉదయం తమ చాంబర్లో యూపీఎస్సీ పరీక్ష నిర్వహణ ఏర్పాట్లపై సంబంధిత అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డీఆర్ఓ మాట్లాడుతూ ఈ నెల 4, 5 తేదీల్లో యూపీఎస్సీ కి సంబందించి కంబైన్డ్ రిక్రూట్ మెంట్ టెస్ట్ పరీక్షలు జరుగనున్నాయని తెలిపారు. ఉదయం 9.30 నుంచి 11.30 గంటల వరకు, మధ్యాహ్నం 2.00 నుంచి 4.00 గంటల వరకు రెండు షిఫ్టుల్లో పరీక్షలు జరుగుతాయన్నారు. ఈ పరీక్షకు జిల్లాలో 926 మంది అభ్యర్థులు హాజరుకానున్నట్లు తెలిపారు. అభ్యర్థులు, రూట్ ఆఫీసర్లు, ఇన్విజిలేటర్లు యూపీఎస్సీ గైడ్ లైన్స్ తు.చా తప్పకుండా పాటించాలన్నారు. అభ్యర్థులు హాల్ టికెట్ తో పాటు ఏదైనా ప్రభుత్వ గుర్తింపు కార్డు తప్పనిసరిగా తీసుకురావాలని తెలిపారు. ప్రశ్నాపత్రాలు చేరవేత మొదలుకొని పరీక్ష పూర్తయ్యాక బండిల్స్ ను యూపీఎస్సీ కి చేరవేసే వరకు నిబంధనలను అనుసరించి పనిచేయాలని లైజనింగ్ ఆఫీసర్లు, సూపరింటెండెంట్ లకు ఆయన సూచించారు. పరీక్ష కేంద్రాలకు మొబైల్ ఫోన్లు, క్యాలిక్యులేటర్, స్మార్ట్ వాచెస్, ఇతర స్మార్ట్ పరికరాలను తీసుకురాకూ డదని చెప్పారు. అభ్యర్థులను క్షుణ్ణంగా తనిఖీ చేసిన తర్వాతే పరీక్షా కేంద్రంలోనికి అనుమతించాలని పోలీస్ అధికారులకు ఆదేశించారు. విద్యార్థులు వారి పరీక్ష సమయం కంటే అరగంట ముందుగా పరీక్షా కేంద్రాలకు చేరుకోవా లని అన్నారు. పరీక్ష నిర్వహించబడు రోజున విద్యుత్ సరఫరాకు ఎలాంటి అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవా లని ఎపిఈపిడిసిఎల్ అధికారులను ఆదేశించారు. పరీక్షా కేంద్రాల వద్ద వైద్య శిబిరం ఏర్పాటు చేసి ఎఎన్ఎమ్ లను తప్పనిసరిగా అందుబాటులో ఉంచాలన్నారు. త్రాగు నీరు వంటి సదుపాయాలు అందుబాటులో ఉంచాలని సంబంధిత శాఖలకు ఆదేశించారు. ఈ పరీక్షల నిర్వహణకు అధికార యంత్రాంగం సమన్వయంతో పనిచేయాలని ఆయన ఆదేశించారు . ఈ పరీక్షకు ఎలాంటి లోపాలు తలెత్తకుండా పారదర్శకంగా నిర్వహించడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు

ఈ సమావేశంలో పరీక్షల విభాగం సూపరింటెండెంట్ పాల్ కిరణ్, విద్యుత్, ఆర్టీసీ, జీవీఎంసీ,పోలీస్ , రెవిన్యూ , పోస్టల్ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# జీవీఎంసీ 18 వ వార్డులో దయా బాయ్స్ ఆధ్వర్యంలో అన్నదానం





**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఈరోజు విశాఖ తూర్పు నియోజకవర్గం పరిధిలో గల జీవీఎంసీ 18 వ వార్డు మూల పాలెం గ్రామంలో దయా బాయ్స్ ఆధ్వర్యంలో జరుగుతున్న దుర్గాదేవి పండగ సందర్భంగా అన్నదాన కార్యక్రమానికి హాజరైన విశాఖ తూర్పు నియోజకవర్గం నాయకులు అక్కరమాని వెంకట్రావు ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో 18వ వార్డ్ యూత్ లీడర్ ఉమ్మడి కళ్యాణ్ దయా బాయ్స్ యూత్ సభ్యులు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# మహారాష్ట్రలో బాబా ప్రేమికుడు అనకాపల్లి నాయుడు నృత్య ప్రదర్శన



**నర్సీపట్నం, (విశాఖ సమాచారమ్):** అవతార్ మెహర్ బాబా 15వ వార్షికోత్సవ దినోత్సవాన్ని మహారాష్ట్రలో అమరావతి లో రెండు రోజులు ఘనంగా నిర్వహించారు. ఈ వార్షికోత్సవానికి వివిధ రాష్ట్రాల నుంచి వేలాదిమంది బాబా ప్రేమికులు పాల్గొన్నారు. బాబా వారి జీవిత చరిత్ర కాకుండా ఉపన్యాసాలు అనేక సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఆ రెండు రోజులు అమరావతికి వచ్చిన వేలాదిమంది మెహర్ బాబా ప్రేమికులకు భోజన వసతి సౌకర్యాలు నిర్వాహకులు కల్పించారు అందులో భాగంగానే నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాల్లో మెహరాబాద్ కు చెందిన మెహర్ బుజ్జిబీ బాబు కాకుండా ఆంధ్రప్రదేశ్ కు చెందిన బాబా ప్రేమికుడు అనకాపల్లి చెందిన నాయుడు ఈ నృత్య ప్రదర్శన లో ప్రదర్శనలో పాల్గొని అందరి మన్ననలు పొందారు. ఈ సందర్భంగా నాయుడు మాట్లాడుతూ ఇతర రాష్ట్రమైన మహారాష్ట్రలో అమరావతి లో నృత్య ప్రదర్శనలో ప్రదర్శనలు పాల్గొనడానికి అవకాశం కల్పించిన నిర్వాహకులకు ధన్యవాదాలు తెలిపారు. తదుపరి నాగపూర్ లో జరిగే భారీ సావాసుబీ మెళకు తన సొంతంగా బృందావన్ తయారు చేసి ప్రదర్శన ఇచ్చేందుకు ప్రయత్నం చేస్తున్నట్టు తెలిపారు.

## అన్నమయ్య పార్కు అభివృద్ధికి

# పది లక్షలు విడుదల చేసిన ఎంపీ సత్యవతి



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** పట్టణంలోని శారదా నది ఒడ్డున ఉన్న అన్నమయ్య పార్కు అభివృద్ధి పనులకు ఎంపీ డాక్టర్ బి.వి సత్యవతి ల్యాడ్స్ నిధులు 10 లక్షలు విడుదల చేశారు. వివిధశాఖలకు సంబంధించిన అధికారులతో పార్కు లో వుండవలసిన సదుపాయాలపై చర్చించారు.సిమెంట్ బెంచులు, వాకింగ్ ట్రాక్, ఓపెన్ జిమ్, వివిధరకాల పూల మొక్కలు, లైటింగ్ సదుపాయము, త్రాగునీరు మొదలగు అంశాలపై చర్చించారు.ఈ కార్యక్రమంలో డ్వామా ప్రాజెక్టు డైరెక్టర్ సందీప్, చీఫ్ ప్లానింగ్ ఆఫీసర్ రామారావు , అనకాపల్లి జిల్లా వైస్సార్సీపీ పార్టీ గ్రీవెన్స్ అధ్యక్షులు డాక్టర్ కె విష్ణుమూర్తి , జిల్లా స్పోర్ట్స్ ఇంఛార్జి రమణ , ఇంజనీరింగ్ అధికారులు , హార్టికల్చర్ ఆఫీసర్ , స్థానిక వైసిపి నాయకులు జగన్ తదితరులు పాల్గొన్నారు.


Shri KCDas

K. C. Das Memorial Charitable Trust,
H.No. 11-13-147, Road No. 3
Alakapuri Colony, Hyderabad - 500035

On Sri Shobhakruth Nama Samvatsara Aashwayuja Bahula Saptami, Saturday In the presence of Respected Guruji Brahmasri Kalvakolanu Sriramachandra Murthy garu

GAYATRI HAVANAM

for Achieving Universal Peace and Harmony

Saturday | 04th November 2023 | 05:30 A.M. onwards



Sri SitaRamachandra Swamy vari Devasthanam

Ambica Bagh, Jagadamba Center,

VISHAKHAPATNAM

All are invited...

VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : T.Sirisha , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press Door No. 9-3-16, Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345, 9346363839
Hyderabad : Cell : 9030841841, Kakinada : Cell: 9949413661, Simhachalam : Cell: 96660 15921, Pardwada : Cell: 77804 33919, ,
Cheedikaada : Cell: 97686 33999, Vsp City : 8885687610, VSP : 7981904385, 8885687610, Maddilapalem : 9966708776, Yelamanchili : 9441356676